సాక్షి 24|7
గుంటూరు
మంగళవారం 1-8-2017



చుండూరులో విషాద ఛాయలు

- జవాను నాగరాజు అంత్యక్రియలు పూర్తి
- కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు

18



ప్రభుత్వం ఖజానా ఆదాయం పెంపు కోసం ప్రజలపై భారం మోపింది. ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న రిజిస్ట్రేషన్ల శాఖపై ఈ సారి దృష్టి సారించింది. దీని కోసం స్థిరాస్తి విలువ పెంపుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నేటి నుంచి పెరిగిన చార్జీలు అమలులోకి రానున్నాయి.

ఇక బాదుడే..

నేటి నుంచి స్థిరాస్తి విలువ పెంపుదల 2

లోపలి పేజీల్లో

2  నేడు ఎంఆర్ వ్యాక్సినేషన్

8  అమ్మ పాలే అమృతం

16  ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ పోటీలు ప్రారంభం

బదిలీ ధ్రువీకరణ పత్రాలపై సంతకం చేస్తున్న ఉపాధ్యాయులు



మార్పు.. కూర్పు

ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌లో భాగంగా గుంటూరులో చేపట్టిన ప్రక్రియలో సోమవారం ఎస్జీటీలకు స్థానం చలనం కల్పించారు. వెయ్యి మందికి కౌన్సెలింగ్ నిర్వహించాలనుకున్న అధికారులు కేవలం 750 మందికి మాత్రమే పూర్తి చేశారు. మిగిలిన వారికి మంగళవారం చేపడతామని డీఈవో రఘుకుమార్ ప్రకటించారు.

2

లాంగ్ మార్చ్ గుంటూరుకు..

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గత నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన లాంగ్‌మార్చ్ బస్సు జాత సోమవారం గుంటూరుకు చేరింది. స్థానిక చుట్టుగుంట సెంటర్ నుంచి బ్రాడీపేటలోని మహిమా గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిమా గార్డెన్స్‌లో జరిగిన బహిరంగ సభలో సీపీఐ నేత నారాయణతోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.





మెట్టు దిగి.. బాధలు విని

గుంటూరులోని రూరల్ పోలీస్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. వృద్ధులు అధిక సంఖ్యలో వచ్చారని తెలియడంతో ఎస్పీ వెంకటప్పలనాయుడు అంతస్తు దిగి వారి వద్దకే వెళ్లి అర్జీలు స్వీకరించారు.

13లో

కోటయ్యా.. ఇంకెప్పుడయ్యా..

కోటప్పకొండలోని త్రికోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. శివరాత్రి తర్వాత అధికారులు ఈ పనులను వదిలేశారు.

9లో



ఇక బాదుడే..

సాక్షి, అమరావతి బ్యూరో: భూములు, భవనాలకు సంబంధించి పెంచిన స్థిరాస్తి విలువలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మేరకు జిల్లా స్థాయి నుంచి వెళ్లిన మార్కెట్ విలువల పెంపు ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. స్థిరాస్తి విలువలు గ్రామీణ ప్రాంతంలో 10 శాతం, నగరాలు, పట్టణ ప్రాంతాల్లో 20 శాతం మేర పెంచారు. రాజధానిలో స్థిరాస్తి విలువలు నామమాత్రంగానే పెరిగాయి. అమరావతి– అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే కోసం భూసేకరణ చేసే ప్రాంతాల్లో సైతం నామమాత్రంగా ధరలను పెంచడం గమనార్హం. అపార్టు మెంట్‌లు, నిర్మాణమైన ఇళ్లకు 10–15 శాతం మేర పెరిగాయి. జిల్లాలో 31 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. పెరిగిన చార్జీల ప్రకారం నెలకు సరాసరి జిల్లా ప్రజలపై రూ.5 కోట్ల నుంచి రూ. 6 కోట్ల వరకు భారం పడనుంది. ఇప్పటికే దాదాపు 60 శాతానికిపైగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పెరిగిన మార్కెట్ విలువలను కంప్యూటరీకరించినట్లు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మంగళవారం నుంచి కొత్త ధరల ప్రకారం రిజిస్ట్రేషన్‌లు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డీఐజీ వి.పుష్పలత సాక్షికి తెలిపారు. ధరల పెంపు నేపథ్యంలో శని, సోమవారాల్లో జిల్లాలో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. దీంతో రిజిస్ట్రార్ కార్యాలయాలు కళకళలాడాయి.

గుంటూరు జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో పెంపు ఇలా.....

- గుంటూరు నగరంలో కేవలం 5, 8, 15, 16, 17, 24 వార్డుల పరిధిలో మాత్రమే స్థిరాస్తి విలువలు పెంచారు.
- గుంటూరు రూరల్ పరిధిలో అనంతవరప్పాడు, బుడంపాడు, ఏటుకూరు ప్రాంతాల్లో 10 శాతం మేర పెరిగాయి.
- గుంటూరు ఐదో డివిజన్ (బ్రాడీపేట ప్రాంతంలో) గజం ధర రూ. 25,000 ఉండగా దానిని 28,000లకు పెంచారు.



నరసరావుపేట రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు



గుంటూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో..

- 8వ వార్డు (ఆర్‌టీసీ బస్టాండు, నెహ్రూనగర్, బుచ్చయ తోట) ప్రాంతాల్లో గజం ధర రూ. 12,000 ఉండగా, 17,000లకు పెరిగింది.
- 15,16,17 వార్డులు (వినోభానగర్, అటోనగర్, మంగళగిరి రోడ్డు, గాంధీ రోడ్డు, పాత గుంటూరు తూర్పు టౌన్, అనందపేట)లో గజం రూ. 12,000–15,000లకు పెంచారు.
- 24 వార్డు (ఆర్. అగ్రహారం) గజం ధర రూ. 16,000–రూ. 17,000లకు పెరిగింది.
- నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ పరిధిలో పట్టాభిపురంలో గజం ధర 24,000–26,000లకు, బృందావన్ గార్డెన్స్‌లో గజం రూ. 30,000–రూ. 32,000లకు ధరలు పెరిగాయి.
- అపార్ట్‌మెంట్, భవనాలకు సంబంధించి చదరపు అడుగు రూ. 2700–రూ. 2900లకు పెంచారు.
- బండారుపల్లెలో ఎకరం వ్యవసాయ భూమి ధర రూ. 10 నుంచి రూ. 11 లక్షలకు పెంచారు.
- చినపలకలూరులో స్థలం ధర రూ. 2000 నుంచి రూ. 2,500, పేరేచర్లలో గజం రూ. 2000– రూ. 3000లకు పెరిగాయి.
- గుంటూరు రూరల్ పరిధిలోని అనంతవరంపాడులో ఎకరం భూమి విలువ రూ. 16 నుంచి రూ. 17 లక్షలు, బుడంపాడులో ఎకరం భూమి రూ. 30 నుంచి రూ. 33 లక్షలకు, ఏటుకూరులో ఎకరం ధర రూ. 20 నుంచి రూ. 22 లక్షల పెరిగింది.

రాజధాని ప్రాంత పరిధిలో....

రాజధాని ప్రాంత పరిధిలో కేవలం 10 శాతం మాత్రమే భూముల ధరలు పెరిగాయి. ఉదాహరణకు తుళ్లూరులో వ్యవసాయ భూమి ఎకరం రూ. 4 లక్షల నుంచి రూ. 4.40 లక్షలు, రాయపూడిలో ఎకరం రూ. 8 లక్షల నుంచి రూ. 8.80 లక్షలు, నేలపాడులో రూ. 3 లక్షల నుంచి రూ. 3.30 లక్షలు, ఉండవల్లిలో ఎకరం రూ. 1 8లక్షల నుంచి రూ. 19,30 లక్షలు, పెనుమాక ఎకరం రూ. 8 లక్షలనుంచి 8.80 లక్షలకు భూముల ధరలు పెంచాలు. స్థలాల ధరలు గజం రూ. 500 ఉండగా దానిని రూ. 650కి, కొన్ని ప్రాంతాల్లో గజం రూ. 800– రూ. 1,000కి, ఉండవల్లిలో హైవే పక్కన గజం రూ4000–4,400లకు, జెడ్పీ హైస్కూల్ ప్రాంతంలో రూ2200–2,500లకు, వెంకటపాలెంలో గజం రూ800–1,000, నవ్వులూరులో గజం రూ1100–1400ల మేర పెంచారు. రాజధాని ప్రాంతంలో ప్రస్తుతం పెంచిన రిజిస్ట్రేషన్ విలువలకు, అక్కడ ప్రస్తుతం ఉన్న వాస్తవ ధరలకు భారీ వ్యత్యాసం ఉంది.అమరావతి –అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే పరిధిలో భూసేకరణ జరిగే ప్రాంతాలు తాడికొండలో ఎకరం వ్యవసాయ భూమి రూ12–15 లక్షలకు, అర్బన్ పరిధిలో గజం స్థలం ధర రూ2,500–2,700లకు మాత్రమే పెంచారు. పొన్నెకల్లు, లాం ప్రాంతంలో ధరలను పెంచలేదు.

నరసరావుపేట పరిధిలో..

నరసరావుపేట రూరల్ పరిధిలో 10 శాతానికిపైగా ధరల విలువ పెరిగింది. ఉదాహరణకు నరసరావుపేట రూరల్ పరిధిలో ఎకరా వ్యవసాయ భూమి విలువ రూ. 4నుంచి 4.5 లక్షలకు, గోవిందాపురం పరిధిలో ఎకరా రూ. 4 లక్షల నుంచి రూ. 6 లక్షలకు పెంచారు. పట్టణంలోని 1, 13 వార్డుల్లో (బరంపేట) ప్రాంతంలో 10 శాతం మేర ధరలు పెంచారు. 6, 5, 2, 18 వార్డులు (గుంటూరు రోడ్డు, మల్లమ్మ సెంటర్) ప్రాంతాల్లో ధరలు పెరగలేదు. తెనాలి రూరల్ పరిధిలో భూమలు విలువలను పెంచ లేదు. తెనాలి పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో గజం ధర రూ. 42,000 ఉండగా, దానిని 43,000లకు పెంచారు. ఇలా భూమలు, భవనాలు, ఇంటి స్థలాల ధరలు జిల్లాలో పెరిగాయి.

టీకా కార్యక్రమం విజయవంతమవ్వాలి: కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ కోన శశిధర్, ఇతర ఉన్నతాధికారులు

గుంటూరు వెస్ట్: ఎంఆర్ (తట్టు, రూబెల్లా) టీకాలు జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేట్లు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోన శశిధర్ ఆదేశించారు. సోమవారం వెలగపూడి సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ పలు అంశాలపై వీడియో సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి కలెక్టర్ సమాధానాలు చెప్పారు. ఇసుక విధానం అమలు, మద్యం బెల్ట్ దుకాణాల తొలగింపు, పట్టణ గృహ నిర్మాణ ప్రగతి తదితర అంశాల పురోగతిని వివరించారు. గుంటూరు – తెనాలి డబ్లింగ్‌కు సంబంధించి మొదటి ఫేజ్ పనులు జరగుతున్నాయన్నారు. రెండో దశ భూసమీకరణ చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్–2 ముంగా వెంకటేశ్వరరావు, అర్బన్, రూరల్ ఎస్పీలు విజయారావు, అప్పలనాయుడు తదిరతులు పాల్గొన్నారు.

వచన కవిత్వం మార్గదర్శి కుందుర్తి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని

పాత గుంటూరు : వచన కవిత్వం మార్గదర్శి కుందుర్తి ఆంజనేయులు అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై సోమవారం కేంద్ర సాహిత్య అకాడమీ, అమరావతి సాహితీ మిత్రులు ఆధ్వర్యంలో నిర్వహించిన కుందుర్తి సాహిత్య సమాలోచన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కనిపించిన ప్రతి వ్యక్తి కవిత్వం రాయాలని ప్రోత్సహించిన కవి కుందుర్తి అని సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ రావి రంగారావు అన్నారు. కృష్ణాజిల్లా రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్.జి.వి.పూర్ణచంద్, హైదరాబాద్ సాహితీవేత్త శైలజామిత్ర, డాక్టర్ గొట్టిముక్కల స్వర్ణలత, డాక్టర్ గోబేటి లలితా శేఖర్, ఆలయ అధ్యక్షుడు సిహెచ్.మస్తానయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివశంకర్

నేడు ఎంఆర్ వ్యాక్సినేషన్

గుంటూరు మెడికల్: మీజిల్స్, రూబెల్లా ప్రాణాంతక వ్యాధులను నివారించేందుకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఎంఆర్ టీకాలను పిల్లలకు ఉచితంగా వేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రెడ్డి శ్యామల చెప్పారు. సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తొమ్మిదో నెల మొదలుకొని 15 ఏళ్ల వయసున్న 10 లక్షల 40 వేల మంది పిల్లలకు టీకాలు వేస్తామన్నారు. అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా టీకాలు ఉంటాయన్నారు. టిఫిన్ తిన్న తరువాత మాత్రమే టీకా చేయించుకోవాలని, శిక్షణ పొందిన సిబ్బంది చేత టీకాలను వేయిస్తున్నామని వెల్లడించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు ఏటీ అగ్రహారంలోని కార్పొరేషన్ పాఠశాలలో కలెక్టర్ కోన శశిధర్ ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు.

మార్పు.. కూర్పు

- నేడు 1801 నుంచి 2600 వరకు పిలుపు
- తాత్కాలిక పదోన్నతులు పొందిన హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లకు సైతం



ఎస్జీటీల బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పాఠశాల విద్య ఆర్జేడీ కేవీ శ్రీనివాసులు రెడ్డి



బదిలీ కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా దాదాపు 750 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ) స్థాన చలనం పొందారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ రాత్రి వరకూ సుదీర్ఘంగా కొనసాగింది. 1,001 నుంచి 1800 సీరియల్ వరకూ కౌన్సెలింగ్ పూర్తయింది. సీనియారిటీ జాబితాలో 1801 నుంచి 2600 వరకూ గల ఎస్జీటీలకు మంగళవారం ఉదయం 8 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభిస్తామని డీఈవో ఎన్. రఘుకుమార్ ప్రకటించారు. గత ఫిబ్రవరిలో తాత్కాలిక పద్ధతిపై పదోన్నతులు పొందిన ప్రధానోపాధ్యాయులతోపాటు స్కూల్ అసిస్టెంట్స్ తెలుగు, హిందీ, ఉర్దూ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు ఉదయం 9 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించి శాశ్వత ప్రాతిపదికన పోస్టింగ్స్ కల్పిస్తామని వెల్లడించారు. ఎస్జీటీ ఉర్దూ ఉపాధ్యాయులకు సైతం బదిలీల కౌన్సెలింగ్ చేపడతారు. స్పౌజ్, ప్రిఫరెన్షియల్ కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులు తగిన ధ్రువపత్రాలతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సిందిగా డీఈవో రఘుకుమార్ సూచించారు. కౌన్సెలింగ్ ప్రక్రియను ఆర్జేడీ కేవీ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నారుమడి.. కంటతడి



డీజిల్ ఇంజిన్‌తో నీరు పెడుతున్న రైతు (ఇన్‌సెట్‌లో), రోడ్డు నిర్మాణంతో పూడిన పంట కాలువ

రోజుకు రూ. 500 ఖర్చు..



సాగు నీరు విడుదల చేశారని వరి నారుమళ్లు పోసుకున్నాం. తీరా సాగు నీరు పంట భూముల్లోకి చేరే సమయానికి కాలువలు లేవు. రోడ్డు వెడల్పు చేయడం మంచిదే అయినా మా గురించి కూడా పట్టించుకోవాలి కదా. చేసేదేం లేక మేం ఇప్పుడు రోజుకు రూ. రూ.500 వెచ్చించి మరీ డిజిల్ ఇంజిన్లు పెడుతున్నాం. గ్రౌండ్ వాటరే మాకు దిక్కు అయింది.

శ్రీనివాసరావు,
రైతు, తూర్పుపాలెం

- రోడ్డు విస్తరణలో పంట కాలువ పూడ్చిన వైనం
- నిర్మాణం పూర్తయినా కాలువ తవ్వించని అధికారులు
- రోజుకు రూ.500 వెచ్చించి డీజిల్ ఇంజిన్లను ఆశ్రయిస్తున్న రైతులు

రేపల్లె: రోడ్డు విస్తరణ రైతుల పాలిట శాపంగా మారింది. రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్నాయన్న కారణంతో పంట కాలువలను తొలగించగా ఇప్పుడు సాగుకు చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంలో రోడ్డు పక్కన ఉన్న పంట కాలువలను నగరం– చెరుకుపల్లి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారన్న కారణంగా అధికారులు పూడ్పించారు. పనులు పూర్తి చేసి కూడా ఐదు నెలలు దాటింది. ఖరీఫ్ ప్రారంభంలో పంట కాలువలు తిరిగి తవ్విస్తామన్న అధికారుల జాడ కనిపించలేదు. అదును దాటిపోతుందనుకున్న రైతులు వరి నారుమళ్లు వేసి ఇలా డిజిల్ ఇంజన్ల సాయంతో నీళ్లు పెడుతున్నారు. కళ్లముందు మడి ఎండుతుంటే కళ్లనీరు పెట్టుకుంటున్నారు. అందుకు రోజుకు సుమారు రూ. 500 చొప్పున వెచ్చిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్నవారంతా చిన్న, సన్నకారులు రైతులే. ఇలా 500 ఎకరాలకు చెందిన రైతులు డీజిల్ ఇంజిన్లపై ఆధార పడుతున్నారు. పెట్టుబడులకు సైతం అప్పులు తెచ్చే రైతులపై అదనపు భారం కూడా పడటం బాధాకరం. ఎవరు ఎలా ఇబ్బంది పడినా అధికారులకు మాత్రం ఇవేమీ పట్టవు.

అవాంఛనీయ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది తనిఖీలు



తనిఖీలు చేస్తున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది

లక్ష్మీపురం: గుంటూరు రైల్వేస్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా చేపట్టాలని రైల్వే జీఆర్పీ విజయవాడ డిస్ట్రిక్ ఎస్పీ కె.వి మోహన్‌రావు ఆదేశాల మేరకు సిబ్బంది సోమవారం రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. జీఆర్పీ సీఐ రమేష్‌బాబు, ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిధిలోని ఏడు ఫ్లాట్‌ఫారాలతో పాటు ప్రయాణికుల సామగ్రిని చెక్ చేశారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలైన బిహార్, మధ్యప్రదేశ్ వంటి ప్రాంతాల నుంచి వచ్చే వారిని గుర్తించి వారి వద్ద ఉన్న పూర్తి ఆధారాలను పరిశీలిస్తున్నామన్నారు. ప్రయాణికులతో అనుచితంగా ప్రవర్తించే వారిపై దృష్టి సారించామని, మద్యం తాగి ఇతరులకు ఇబ్బంది కలిగించినా ఊరుకోమన్నారు. ప్రయాణికులు ఇబ్బంది పడితే టోల్‌ఫ్రీ 100తో పాటు ఆర్పీఎఫ్ టోల్‌ఫ్రీ నెంబర్ 182లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. రైలులో గ్యాస్ సిలండర్లు, బాణసంచా తీసుకెళ్లడం నేరమన్నారు.

అర్బన్ ఎస్పీ కార్యాలయంలో బయోమెట్రిక్

పట్నంబజారు: జిల్లా పోలీసు కార్యాలయంలోని అర్బన్ పోలీసు సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ మిషన్‌ను సోమవారం ఎస్పీ సి.హెచ్.విజయారావు ప్రారంభించారు. ఉద్యోగులు ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ మిషన్‌లో వేలిముద్రలు వేసి వెళ్లాలని సూచించారు. ఎప్పటికప్పుడు హాజరు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు అవుతాయన్నారు. కంప్యూటర్‌తో పాటు ఎస్పీ ఫోన్‌కు కూడా మిషన్ అనుసంధానం చేసినట్లు వివరించారు.

చీటింగ్‌పై కేసు నమోదు

పట్నంబజారు: వ్యాపారంలో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని చెప్పి మోసానికి పాల్పడిన పలువురిపై సోమవారం కేసు నమోదైంది. అరండల్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నల్లచెరువులో నివాసం ఉండే ఎస్.శివాజీ అలియాస్ శివయ్య రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. అయితే వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలని తన స్నేహితుడు కోరడంతో ఓ కంపెనీలో రూ. 6 లక్షల వరకూ పెట్టుబడి పెట్టాడు. పెట్టుబడి సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పాడని, తర్వాత అలాంటిదేమీ జరగలేదన్నాడు. నగదు ఇవ్వమంటే ఇబ్బంది పెడుతున్నాడంటూ బాధితుడు శిల్పా శర్మ, వికాస్‌సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అకౌంట్ నుంచి నగదు అపహరణపై కేసు

పట్నంబజారు: బ్యాంకు అధికారులమని చెప్పి అకౌంట్ వివరాలు తెలుసుకున్న అనంతరం నగదు మాయం కావడంపై సోమవారం పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో నివాసం ఉంటున్న వి.నాగేశ్వరరావుకు ఓ ప్రముఖ బ్యాంకు నుంచి మేనేజర్ని మాట్లాడుతున్నానంటూ సోమవారం ఒక కాల్ వచ్చింది. పిన్ నెంబరు, 16 అంకెల నెంబరు చెప్పానని బాధితుడు వాపోయాడు. అనంతరం తన అకౌంట్ నుంచి రూ. 25 వేలు డ్రా అయినట్లు మొబైల్‌కు సందేశం వచ్చిందన్నాడు. ఘటనపై పోలీసులను ఆశ్రయించగా వారు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

కస్తూర్బా విద్యార్థినికి అస్వస్థత

అచ్చంపేట: అచ్చంపేట కస్తూర్బా పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని భాగ్యలక్ష్మి సోమవారం ఉదయం సొమ్మసిల్లి పడిపోయింది. తోటి విద్యార్థులు, సిబ్బంది ఆమెను స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ రెండు సెలెన్ బాటిళ్లు ఎక్కించిన తర్వాత తీసుకెళ్లమని చెప్పడంతో పాఠశాలకు తిరిగి తీసుకువచ్చారు. సాయంత్రం 5 గంటల సమయంలో తిరిగి పడిపోవడంతో ఆమెను ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. రెండు రోజుల క్రితం మనీషా అనే విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి విదితమే. పాఠశాలలో ఏం జరుగుతుందనే విషయంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరుసగా మూడోరోజు విచారణ..

పాఠశాలలో విద్యార్థులపై జరుగుతున్న వేధింపులపై సోమవారం మూడోరోజు కూడా అధికారులు విచారణ చేపట్టారు. స్టేట్ ప్రాజెక్టు కార్యాలయ అధికారిణి బ్యూలా ప్రియాంక, ఆర్వీఎం ప్రాజెక్టు అధికారి ఖాన్ విద్యార్థులు, ఉపాధ్యాయులను విడివిడిగా విచారించారు. విచారణ సమయంలో పలువురు రాజకీయ నాయకులు అక్కడికి వచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



విద్యార్థినిని వైద్యశాలకు తరలిసున్న సిబ్బంది

పాఠశాల వద్ద మద్యం షాపు వద్దు



తుళ్లూరు గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధీర్‌బాబు



రాంభొట్లవారిపాలెంలో నిరసన

తుళ్లూరు: తుళ్లూరు మేరీమాత హైస్కూల్ సమీపంలో ఓ మద్యం షాపు తెరిచేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొన్నిరోజులుగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపడుతున్నారు. గత గురువారం తహసీల్దార్ సుధీర్‌బాబు నిర్వాహకులతో మాట్లాడి అభ్యంతరాలు వస్తున్నందున మద్యం షాపు ఏర్పాటు ను విరమించుకోవాలని ఆదేశించారు. అయితే.. అప్పటి నుంచి నిర్వాహకులు మద్యం షాపు ఏర్పాటు పనులు విరమించుకున్నారు. రెండు రోజులుగా నేడో రేపో మద్యం షాపు తెరుస్తారని స్థానికంగా ప్రచారం జరగడంతో సోమవారం విద్యార్థులు, తల్లిదండ్రులు మళ్లీ ఆందోళన చేపట్టారు. పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ మేరీ కుట్టి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు తాము వ్యతిరేకం కాదని, కేవలం విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని సమస్యపై పోరాడుతున్నామని అన్నారు. దూరంగా షాపు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను అభ్యర్థిస్తున్నామని అన్నారు. అనంతరం గ్రామస్తులకు ఈ మేరకు సర్పంచ్ ఇందుర్తి నరశింహారావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి తరలివెళ్లారు. ప్రజావాణిలో భాగంగా తహసీల్దార్ సుధీర్ బాబుకు, ఎంఈవో గద్దే కోటేశ్వరరావుకు సమస్య గురించి వివరించారు. సమస్యపై స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిర్వాహకులతో మాట్లాడామని, ఒకవేళ షాపు తెరిస్తే మూసివేయిస్తామని హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగారు.

మద్యం షాపులు ఎత్తివేయాలని కొనసాగిన నిరసన

రాంభొట్లపాలెం (చెరుకుపల్లి): గ్రామంలో ఏర్పాటు చేసిన రెండు మద్యంషాపులను ఎత్తివేయాలని మహిళలు రోడ్లపై బైఠాయించి నిరసన తెలియజేస్తున్నా అప్కారి శాఖ పట్టించుకోకపోవడం లేదని రాంభొట్లపాలెం పంచాయతీ పగడంవారిపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఒక్క పాలకుడు కానీ, అధికారి గానీ తమతో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. మద్యంషాపులు ఎత్తివేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

తాడికొండలో ధర్నా

తాడికొండ రూరల్: తమ కాలనీలో మద్యంషాపు ఏర్పాటు చేయొద్దంటూ సోమవారం తాడికొండ శివారులోని ఎస్సీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి వెంబడి దుకాణం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తుండగా స్థానిక మహిళలు అక్కడికి వెళ్లి అభ్యంతరం వ్యక్తం చేశారు. నివాసాల మధ్య మద్యంషాపులు ఏర్పాటు చేస్తే ఇబ్బంది పడతామని ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్సై వీరానాయక్ అక్కడికి చేరుకుని కలెక్టర్‌కు, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించాలని సూచించారు. దీంతో శాంతించిన మహిళలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు. నేడోరోపో కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించనున్నట్లు గ్రామస్తులు చెప్పారు.



మీ కోసం

కరెంటు బిల్లులు

● మండలంలోని చందోలు గ్రామంలో మంగళవారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఎఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు బిల్లులు చెల్లించవచ్చని సూచించారు.

వైద్య సేవలు

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సాధారణ వ్యాధులకు చికిత్స, దంత వైద్యం, పిప్పి పళ్లను ఉచితంగా పీకడం, ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, కాన్పులు చేస్తారని పిట్టలవానిపాలెం క్లస్టర్ డాక్టర్ రాధిక తెలిపారు. అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. హెచ్‌బీ, హెపటైటిస్-బి, బ్లడ్ గ్రూపు, బ్లడ్ షుగర్, టైఫాయిడ్, మలేరియా, యూరిన్ ఎనాలసిస్ వంటి రక్త పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

ఆధ్యాత్మికం

మండలంలోని ఖాజీపాలెం కాశీవిశ్వనాథస్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల
డిజె(దువ్వాడ జగనాథం): విజయకృష్ణ
ఫిదా అన్నపూర్ణ
నిన్నుకోరి అలంకార్
గౌతమ్‌నంద శ్రీనివాస
ఖాజీపాలెంలో..
డిజె(దువ్వాడ జగనాథం) విజయలక్ష్మి
కర్లపాలెంలో..
నిన్నుకోరి : తిరుమల వెంకటేశ్వర
పిట్టవానిపాలెంలో...
ఏజెంట్‌భైరవ్ వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

ఎండిపోతున్న వరి నారుమడులు

పిట్టలవానిపాలెం : వర్షాలు పూర్తి స్థాయిలో కురివక పోవడంతో నారుమడులు ఎండిపోతున్నాయి. ఇటీవల నారుమడులు పోసుకునేందుకు సాగు నీటిని విడుదల చేయడంతో ఎంతో ఆశతో ఖరీఫ్ వ్యవసాయాన్ని ప్రారంభించిన అన్నదాతలకు వర్షాభావం శాపంగా

కష్టాల్లో అన్నదాతలు

మారింది. నారుమడులు పోసి 20 రోజులు కావస్తుంది. వారం రోజుల్లో నాట్లకు సిద్ధమవుతున్న తరుణంలో నారుమడులు ఎండు ముఖం పడుతున్నాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. చేసేది లేక పంటకాలువలో వస్తున్న కొద్దిపాటి నీటిని యాతం వేసి నీరు తోడుకుంటూ నారుమడులను రక్షించుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సాగునీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.



ఎండిపోతున్న వరినారుమడి



పిట్టలవానిపాలెంలో యాతం సహాయంతో నీటిని తోడుతున్న రైతులు

15 ఏళ్లలోపు పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలి

కర్లపాలెం : తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాల లోపు పిల్లలందరికీ నేటి నుంచి ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తామని కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జ్ డాక్టర్ అబ్రహాం లింకన్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం ఎమ్మార్ వ్యాక్సిన్‌పై కర్లపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ అబ్రహాంలింకన్ మాట్లాడుతూ తట్టు, రుబెల్లా, వ్యాధులు నివారించేందుకు ఎమ్మార్ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. తట్టు వల్ల న్యుమోనియా, అతిసారం ఇతర ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని తెలిపారు. రుబెల్లా వ్యాధిసోకిన వారికి అంధత్వం, వినికిడి లోపం, బుద్ధిమాంద్యం, గుండె సంబంధిత సమస్యలు వస్తాయన్నారు. ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించటం వల్ల ఎలాంటి సమస్యలు రావని ఆయన తెలిపారు. సీహెచ్‌వో ఎ.ఎలీషా మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీలో వైద్య సిబ్బంది

ఘనత దక్కించుకున్న హెచ్‌ఎం



కర్లపాలెం : దుండివారిపాలెం ప్రాథమిక పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత హెచ్‌ఎం శ్రీనివారావుకు దక్కుతుందని అంబేడ్కర్ యువజన సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షుడు మందపాటి పరమానందకుమార్ తెలిపారు. దుండివారిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావు పెదకాకాని మండలం కొప్పురావూరు మండలానికి ఉపాధ్యాయుడిగా ఉషాకిరణ్ చింతాయపాలెం పాఠశాలకు బదిలీ అయిన సందర్భంగా గ్రామపెద్దల ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందపాటి ఎస్తేరమ్మ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మరుప్రోలు, శివారెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, గ్రామపెద్దలు ఉన్నారు.

ద్విచక్రవాహనం ట్రాక్టర్ ఢీ : ఇద్దరికి గాయాలు

పిట్టలవానిపాలెం : ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పిట్టలవానిపాలెం మండలం చందోలు శివారు రెడ్డిపాలెం సెంటర్‌లో ద్విచక్రవాహనంపై కర్లపాలెం మండలం యేట్రవారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు ఏడుకొండలరెడ్డి, కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన కప్పల గోపిరెడ్డిలు చందోలు వైపు నుంచి బాపట్ల వైపు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న చందోలు పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడినవారిని కర్లపాలెంలోని ప్రవేట్ వైద్యశాలకు తరలించారు. గోపిరెడ్డికి ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు తరలించారు.ఏడుకొండల రెడ్డికి తీవ్రంగా గాయాలు కావడంతో బాపట్ల ప్రవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి గుంటూరు వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందోలు ఎస్ఐ డి.చెన్నకేశవులు తెలిపారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలతో చెలగాటం : పట్టణ సీఐ



బాపట్లటౌన్ : హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం ప్రాణాలతో చెలగాటమాడటమేనని పట్టణ సీఐ ఎ. వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం సరికాదు. వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరుతూ సోమవారం సాయంత్రం పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పట్టణ ఎస్ఐలు కె.శ్రీనివాసరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ వైద్యాధికారిగా అబ్రహంలింకన్



కర్లపాలెం : కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ అబ్రహాంలింకన్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేస్తున్న ఎం.విజయ్‌కుమార్ ఎంఎస్ ఆర్థోపెడిక్ చదివేందుకు విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ మెడికల్ కళాశాలకు వెళ్లారు. అబ్రహాం లింకన్ బాపట్ల పీపీ యూనిట్‌లో పనిచేస్తూ ఇన్‌చార్జ్‌గా కర్లపాలెం వచ్చారు. ఆయన మాట్లాడుతూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందిస్తామని తెలిపారు.

బాపట్లను ఎన్నటికీ మరువలేను: డీఎస్పీ



బాపట్లటౌన్ : డీఎస్పీగా తొలిసారి బాధ్యతలు చేపట్టినప్పటికీ శాఖాపరంగా ఎన్నో అనుభవాలు నేర్పిన బాపట్ల ప్రాంతాన్ని ఎప్పటికీ మరువలేనని గుడివాడ డీఎస్పీ పి.మహేష్ తెలిపారు. బాపట్ల డీఎస్పీగా పనిచేసి బదిలీపై గుడివాడకు వెళ్లిన పి.మహేష్‌ను ఆదివారం రాత్రి మండలంలోని లోటస్‌పాండ్ రిసార్ట్స్‌లో సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయనను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. రేపల్లె టౌన్ సీఐ పెంచలయ్యరెడ్డి, రూరల్ సీఐ పీవీ ఆంజనేయులు, బాపట్ల పట్టణ సీఐ ఎ.వెంకటేశ్వరరెడ్డి, రూరల్ సీఐ ఎ.శ్రీనివాసరావు, ఎస్ఐలు పాల్గొన్నారు.

డ్రెయిన్ల ఆధునికీకరణ కలేనా...?

- ఏడేళ్లుగా అభివృద్ధికి దూరం
- ముంపునకు గురవుతున్న పంటపొలాలు, గ్రామాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

బాపట్ల : అధికారుల నిర్లక్ష్యం అన్నదాతల పాలిట శాపంగా మారింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటలు సైతం రెప్పపాటులోనే ముంపునకు గురై రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏడేళ్లుగా బాపట్ల రైతులు కొద్దిపాటి వర్షం పడినా ప్రధాన డ్రెయిన్లు పొంగి పొర్లడం, గండ్లు పండడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడంతో ఆయా మండలాల్లోని రైతులు ప్రతిఏటా ఇక్కట్ల పాలవుతున్నారు.

పారమట్టి తీస్తే ఒట్టు

నాలుగేళ్లుగా ఖరీఫ్‌పంట చేతికొచ్చే సమయంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని జమ్ములపాలెం, జిల్లెళ్లమూడి, కంకటపాలెం సమీపంలోని పలు ప్రాంతాల్లో నల్లమడ డ్రెయిన్‌కు భారీ గండ్లు పడ్డాయి. వరద ఉధృతికి డ్రెయిన్ లోతు లేకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో డ్రెయిన్ పొంగిపొర్లి పొలాలు ముంపునకు గురయ్యాయి. గ్రామం కూడా పూర్తిగా మునిగిపోయి ఇళ్లల్లోకి వరదనీరొచ్చిన సందర్భాలున్నాయి. మూడేళ్ల కిందట భారీ ముంపును రైతులు ఎదుర్కొనప్పటికీ స్పందించిన దాఖలాలు లేవు. ఖరీఫ్ సీజన్ ముగిసిన వెంటనే పొక్లెయినర్, జేసీబీల సహాయంతో పూడుకుపోయిన డ్రెయిన్లను తవ్వించి, గండ్లు పడినచోట శాశ్వతంగా ఉండే రీతిలో పటిష్ట పర్చాల్సిన అధికారులు నేటి వరకు ఆయా డ్రెయిన్లలో ఒక్కపార మట్టి కూడా తీసిన దాఖలాలు లేవు.

ఆందోళనలో అన్నదాతలు

రైతులు నాలుగేళ్లుగా వ్యవసాయంలో నష్టాలు చవిచూస్తున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి పచ్చిక బైళ్లను తలపించేలా ఉన్న డ్రెయినేజీలను చూసి అవేదన చెందుతున్నారు.



శిథిలావస్థలో ఉన్న జిల్లెళ్లమూడి లాకులు



మూడేళ్ల కిందట ముంపునకు గురైన నల్లమడ డ్రైనేజీ (ఫైల్)

మూడేళ్ళ క్రితం నల్లమడడ్రెయిన్‌కు గండ్లుపడటంతో నరసాయపాలెం, కంకటపాలెం, జమ్ములపాలెం, రేటూరు, కాకుమాను, అప్పాపురం, జిల్లెళ్లమూడి గ్రామాల్లోని సుమారు 15 వేల ఎకరాల మేర పూర్తిగా ముంపునకు గురయ్యాయి. ఈస్ట్ శ్యాంప్ డ్రెయిన్‌కు గండ్లు పడటం వల్ల మూలపాలెం, ఉప్పరపాలెం, రైలుపేట గ్రామాలకు చెందిన సుమారు 2,500 ఎకరాలు, వెదుళ్లపల్లి డ్రెయిన్‌కు గండ్లు పడి వెదుళ్లపల్లి, మురుకుంటపాడు, బేతపూడి, స్టువర్టుపురం గ్రామాల్లోని సుమారు 8 వేల ఎకరాలు, మరుప్రోలువారిపాలెం మైనర్ డ్రైనేజి గండితో మరుప్రోలువారిపాలెం, అసోదివారిపాలెం, పోతురాజు కొత్తపాలెం గ్రామాల్లో సుమారు 1,500 ఎకరాల మేర ముంపునకు గురయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్లను ఆధునికీకరణ చేయకపోతే ముున్ముందు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

త్వరలో పనులు చేయిస్తాం

బాపట్ల డివిజన్‌లోని డ్రెయిన్లలో పేరుకుపోయిన మట్టి, తూడికాడలను తొలగించేందుకు ఈ ఏడాది రూ.40 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో నల్లమడ, ఈస్ట్‌శ్యాంప్, వెదుళ్లపల్లి, మరుప్రోలువారిపాలెం మైనర్ డ్రెయిన్లలో పేరుకుపోయిన మట్టి, తూడికాడ తొలగించే పనులు త్వరలో ప్రారంభిస్తాం. – ఎం.మురళి, డ్రైనేజీ డీఈ


డ్రెయినేజీ మరమ్మతులు చేయాలి



మరమ్మతులు చేయక పోవడం వల్ల పొలాలు ముంపునకు గురవుతున్నాయి. రైతులు నల్లమడ డ్రైనేజీ మరమ్మతులు చేయించాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు.

– అసోది శేషారెడ్డి, రైతు

పట్టించుకునే నాథుడే లేడు



రైతుల గురించి పట్టించుకునే నాథుడే లేడు. పంట పొలాలు ముంపునకు గురై వరదనీరు బయటకు పోయే పరిస్థితి లేక నానా అవస్థలు పడుతున్నాం. రైతులను ఆదుకునేందుకు గండ్లు పూడ్చివేయాలి.

– మద్దసాని బాపయ్య, రైతు

వేలాడుతున్న వైరు



కర్లపాలెం : కర్లపాలెం పంచాయతీ పరిధిలోని సత్యవతీపేట గ్రామ సమీపంలో పేరలి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైరు (బస్‌బార్) తెగి వేలాడుతోంది. పెదగొల్లపాలెం రక్షిత తాగునీటి పథకం మోటార్ల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వైరు నాలుగు రోజులుగా వేలాడుతున్నా విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రక్షిత మంచినీటి పథకం సిబ్బంది కానీ, విద్యుత్ సిబ్బంది కానీ ఇప్పటి వరకు స్పందించలేదని చెబుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే వేలాడుతున్న ట్రాన్స్‌ఫార్మర్ వైరును సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

శంకర విద్యాలయంలో విశేష హోమం

బాపట్ల : శ్రీశంకర విద్యాలయంలో సోమవారం విశేషహోమం నిర్వహించారు. శ్రీశంకర విద్యాలయం ప్రతిష్టాపకులు బ్రహ్మానంద తీర్థస్వామి 138వ జయంతుత్సవాల సందర్భంగా హోమం, రుద్రాభిషేకం, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించారు. పూర్ణాహుతి నిర్వహించి వేంకటాచార్యస్వామి ఆధ్యాత్మిక ఉపన్యాసములలో సనాతన ధర్మ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో శ్రీశంకర విద్యాలయం కార్యదర్శి ఏఎస్‌వీఆర్ఎన్ చలపతిరావు, సంయుక్త కార్యదర్శి శిఖరం భుజగేంద్రమౌళి, అగ్నిహోత్రావధాని, ఆంజనేయశర్మ, పవన్‌గోపాలకృష్ణ, రమేష్‌బాబు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న పూజారులు

మ్యాథ్స్ క్లబ్‌తో గణితశాస్త్ర పరిజ్ఞానం పెంపు

బాపట్ల : విద్యార్థులకు గణితంపై పరిజ్ఞానాన్ని పెంచేందుకు శ్రీచైతన్య ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్‌క్లబ్‌ను ప్రారంభించిందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. పాఠశాలలో సోమవారం మ్యాథ్స్‌క్లబ్ గోడ పత్రికను ఆవిష్కరించారు. విద్యార్థులకు మ్యాథ్స్‌క్లబ్‌తో గణితశాస్త్రంలో కొత్త మెళకువలను నేర్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, రీజనల్ ఇన్‌చార్జ్ అప్పాజీ, పాఠశాల డీన్ డాక్టరు రాజు, సీ–బ్యాచ్ ఇన్‌చార్జ్ అమరనాథ్ తదితరులు ఉన్నారు.



మ్యాథ్స్‌క్లబ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీచైతన్య ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఏజీఎం అంజయ్య, రీజనల్ ఇన్‌చార్జ్ అప్పాజీ

ఉపాధి హామీతో కూలీలకు ధీమా



భవనంవారిపాలెం (పిట్టలవానిపాలెం) : కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో కూలీలకు ధీమా కల్పించిందని ఎంపీడీఓ కాశీవరప్రసాద్ తెలిపారు. మండలంలోని భవనంవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఉపాధి హామీ పథకం గ్రామసభలు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు మోదుగుల శివనాగేశ్వరి, గ్రామ సర్పంచ్ కంబాల వెంకటేశ్వరరెడ్డి, పీఆర్ ఏఈ మోహనరావు, ఈవోపీఆర్డీ వి.సుజాత, క్షేత్రస్థాయి సహాయకులు చిరసాని గోవిందరెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం



చింతాయపాలెం (కర్లపాలెం) : మానవ మనుగడకు మొక్కలే ఆధారమని చింతాయపాలెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఇ.పోలీస్‌రావు తెలిపారు. చింతాయపాలెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ టి.రమేష్, ఉపాధ్యాయులు ఎం.ఇందుమతి, బి.రాజేష్, డి.త్రిపుర ఎస్ఎంసీ చైర్మన్ అటవీ సిబ్బంది కె.నాగరాజు, రామకృష్ణ, సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి


బాపట్ల టౌన్ : సరస్వతీ స్మారక ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కర్లపాలెం మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గుండ్రెడ్డి శివ పేర్కొన్నారు. సరస్వతీ స్మారక ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు చేసుకునేందుకు రూ.10వేలు విలువైన పట్టలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సాయం అందిస్తానని శివ తెలిపారు.

జిల్లా మినీ వాలీబాల్ క్యాంపు



బాపట్ల : జిల్లా మినీవాలీబాల్ క్యాంపును వెదుళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూలులో సోమవారం ప్రారంభించారు. క్యాంపును ప్రధానోపాధ్యాయుడు వీవీఎస్ రత్నకళ, విద్యాకమిటీ చైర్మన్ కావూరి విజయబాబు ప్రారంభించారు. జిల్లా కోచ్ కె.రజనీనాయక్ జట్టుకు కోచింగ్ ఇచ్చారు. నెల్లూరు జిల్లా గూడూరులో ఆగస్టు 4 నుంచి 6 వరకు జరిగే రాష్ట్రస్థాయి మినీ బాలుర టోర్నమెంట్‌లో పాల్గొంనేందుకు శిక్షణ ఇస్తున్నట్లు రజనీనాయక్ తెలిపారు. క్రీడాకారులు ప్రతిభ కనపరిస్తే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారన్నారు.

భవిష్యం



మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణబాధలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	ఖాళీ లేవు
రూ.100 గదులు –	ఖాళీ లేవు
రూ.500 గదులు –	ఖాళీ లేవు

ఆర్జిత సేవల వివరాలు:

సహస్ర దీపాలంకరణ సేవ –	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

జీజీహెచ్ వైద్యసేవలు



10 వ నంబరు గది – నరముల జబ్బులు
15 వ నంబరు గది – జీర్ణకోశ వ్యాధులు
20 వ నంబరు గది – న్యూరోసర్జరీ
26 వ నంబరు గది – ప్లాస్టిక్ సర్జరీ
24 వ నంబరు గది – రక్తపరీక్షలు
4 వ నంబరు గది – ఎక్సరే పరీక్షలు
12 వ నంబరు గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2 వ నంబరు గది – ఓపీ (ఉదయం 8 – 11.30 గంటల వరకు)

మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు(లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు : సీట్లు 31 ఖాళీ
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు : సీట్లు 0 ఖాళీ
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు : సీట్లు 33 ఖాళీ
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు : సీట్లు 44 ఖాళీ
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు : సీట్లు 37 ఖాళీ
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు. సీట్లు 35 ఖాళీ
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలు : సీట్లు 43 ఖాళీ
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు : సీట్లు 31 ఖాళీ
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు : సీట్లు 34 ఖాళీ
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు : సీట్లు 24 ఖాళీ
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు : సీట్లు 34 ఖాళీ
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు : సీట్లు 33 ఖాళీ

– పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం చేస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ జరుగుతుంది.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

నిమ్మకాయల ధరలు

తెనాలి టౌన్ : తెనాలి మార్కెట్‌లో సోమవారం టిక్కీ నిమ్మకాయల కనిష్ట ధర రూ.675, గరిష్ట ధర రూ.1,200, మోడల్ ధర రూ.1000 పలికింది.

తుళ్ళూరు: రాయపూడి నిమ్మ మార్కెట్‌లో సోమవారం 50 కేజీల టిక్కీ పచ్చి నిమ్మకాయల ధర రూ.400 నుంచి రూ.600 వరకు, పండు నిమ్మకాయల ధర రూ.250 నుంచి రూ.400 వరకు పలికినట్లు వ్యాపారులు తెలిపారు.

పసుపు ధరలు

దుగ్గిరాల : స్థానిక పసుపు మార్కెట్ యార్డులో సోమవారం 323 బస్తాలు పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.2,250. గరిష్ట ధర రూ.6,600. మోడల్ ధర రూ.6,600 పలికింది. కాయ కనిష్ట ధర రూ.4,150. గరిష్ట ధర రూ.2,050. మోడల్ ధర రూ.6,600 పలికినట్లు యార్డు అధికారులు తెలిపారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్ :నాగార్జునసాగర్ జలాశయ నీటి మట్టం సోమవారం 500.70 అడుగులు వద్ద ఉంది. ఇది 116.4174 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 400 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీటి చేరిక పూర్తిగా నిలిచి పోయింది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 777.80 అడుగుల వద్ద ఉంది. ఇది 19.5000 టీఎంసీలకు సమానం.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	40	దోస	20
వంకాయ	35	సొర	22
బెండ	25	పొట్ల	22
మిర్చి	34,38	పెద్ద చిక్కుళ్ళు	34
కాకర	30–35	చామ	30
బీర	20	బీట్‌రూట్	28
క్యాబేజి	17	కీర	28
క్యారెట్	58	ఫ్రెంచిబీన్స్	66
దొండ	24	క్యాప్సికం	46
బంగాళదుంప	15	ములక్కాయ ఒకటి	8
ఉల్లిపాయలు	20	అల్లం	70
గోరుచిక్కుళ్ళు	30		

– కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర :	69, 75, 84
చికెన్ విత్ స్కిన్ :	136
చికెన్ స్కిన్‌లెస్ :	146

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - రూ.3.08

వాతావరణం

రానున్న 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. పశ్చిమ రాజస్థాన్, కచ్, ఉత్తర కర్ణాటక మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

37.2°/26.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	31.0	27.8
కోల్‌కతా	34.2	27.2
బెంగళూరు	30.5	22.0
ముంబై	30.6	24.9
చెన్నై	35.8	27.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
గుంటూరు	37.2/26.0	ఏలూరు	34.6/25.2
కడప	37.2/25.0	రాజమండ్రి	34.6/25.2
ఒంగోలు	37.1/26.4	తాడేపల్లిగూడెం	34.6/25.2
ఖమ్మం	36.8/23.0	హైదరాబాద్	34.6/24.4
నల్లగొండ	36.4/27.0	రంగారెడ్డి	34.6/24.4
విజయవాడ	36.4/27.0	చిత్తూరు	34.6/24.1
అనంతపురం	36.0/25.2	తిరుపతి	34.6/24.1
కరీంనగర్	35.8/25.6	మహబూబ్‌నగర్	34.5/24.5
కాకినాడ	35.5/26.5	నెల్లూరు	34.0/26.0
కర్నూలు	35.1/25.7	ఆదిలాబాద్	33.8/23.0
శ్రీకాకుళం	35.1/25.5	నిజామాబాద్	33.5/24.9
విజయనగరం	35.1/25.5	మెదక్	33.5/22.6
వరంగల్	34.6/26.0	విశాఖపట్నం	33.0/25.2

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.12.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య



స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్



రాజధాని ప్రాంతమైన ఉండవల్లిలో పూలింగ్ భూముల్లో నిర్మాణంలో ఉన్న వైన్ షాపు

'పూలింగ్'లో చక్రం తిప్పేందుకు..

అధికారం మాది.. మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు.. అనే ధీమాతో టీడీపీ నాయకులు రాజధాని ల్యాండ్ పూలింగ్ భూముల్లో చక్రం తిప్పేందుకు సిద్ధమయ్యారు. రాజధాని ప్రాంతమైన ఉండవల్లి గ్రామంలో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న భూమిలో టీడీపీ నాయకులు ఓ వైన్ షాపు నిర్మాణాన్ని చేపట్టారు. సీఆర్‌డీఏ నిబంధనల మేరకు ల్యాండ్ పూలింగ్ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. అయినా, అధికారాన్ని అడ్డు పెట్టుకుని పనులు చేపట్టడమేగాక అనుమతులు ఇవ్వాలంటూ పంచాయతీ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు.

- ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న భూమిలో వైన్ షాపు నిర్మాణం
- అనుమతి కోసం పంచాయతీకి దరఖాస్తు చేసిన వైనం
- ఇవ్వాలని ఒక వర్గం, వద్దని మరో వర్గం విజ్ఞప్తులు
- ఇటు ప్రజలు, అటు టీడీపీ నేతల మధ్య నలుగుతున్న అధికారులు

ఉండవల్లి (తాడేపల్లి రూరల్) :

నిబంధనలను ఉల్లంఘిస్తూ ఉండవల్లి గ్రామంలో ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న భూమిలో టీడీపీ నేతలు వైన్ షాపు నిర్మాణం చేపట్టారు. మొదట అందరూ ఇది ఏదో దుకాణం అనుకొన్నారు. తీరా పంచాయతీకి అనుమతి కోసం దరఖాస్తు చేయడంతో వైన్ షాపు అని తెలిసింది. ఈ మేరకు పంచాయతీ సమావేశంలో వైన్ షాపు నిర్మాణానికి అవసరమైన ఇంటి పన్ను విషయం చర్చకు కూడా వచ్చింది. దీంతో గ్రామంలో ఉత్కంఠ మొదలైంది. దీనిపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. వైన్స్‌కు పంచాయతీ అధికారులు ఇంటి పన్ను చెల్లించేందుకు అనుమతి ఇస్తే అందరికీ మంచిదేనని పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతులు భావిస్తున్నారు. వైన్స్‌కు అనుమతిస్తే తాము కూడా నిర్మాణాలు చేపట్టి ఇంటి పన్ను కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందన్నది వారి ఆలోచన. అయితే, ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని మరో వర్గం వారు వాదిస్తున్నారు. రాజధానికి ప్రధాన రహదారి అయిన ఈ మార్గంలో మద్యం దుకాణం ఉంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కొందరి వాదన. అలాతే, వైన్ షాపు ఉంటే రోజూ ఉదయం, సాయంత్రం ఈ మార్గంలో వాకింగ్‌కు వెళ్లే మహిళలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సమీపంలోని అపార్ట్‌మెంట్లలో నివాసం ఉండే మహిళలు కొందరు దీనిపై ఇప్పటికే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా, ఉండవల్లి గ్రామంలో 80 శాతం మంది రైతులు ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇవ్వలేదు. ప్రస్తుతం భూములు ఇవ్వని రైతులకు భూ సేకరణ కింద నోటిఫికేషన్ విడుదల చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇలాంటి సమయంలో వైన్స్ నిర్మాణం చేపట్టడం, టీడీపీ ముఖ్య నేతలు అనుచరులతోపాటు ఆ పార్టీ ఇన్‌చార్జికి కూడా అందులో వాటా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలంటూ జిల్లాస్థాయి నాయకులు, ఉన్నతాధికారులు పంచాయతీ అధికారులపై వత్తిడి తెస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో పంచాయతీ అధికారులు కూడా సందిగ్ధంలో పడిపోయారు. ఈ క్రమంలో ఇది ఎటు వైపునకు దారి తీస్తుందోనని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. అయితే, గతంలో ఉండవల్లి అనంత పద్మనాభస్వామి ఆలయం వద్ద ల్యాండ్ పూలింగ్‌లో ఉన్న భూమిలో హోటల్ నిర్మాణం చేపడితే సీఆర్‌డీఏ అధికారులు దగ్గర ఉండి మరీ దాన్ని కూల్చి వేశారు. మరి ఈ వైన్ షాపు విషయంలో ఏ నిర్ణయం తీసుకొంటారోనని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఇద్దరి మధ్య ఘర్షణ : వ్యక్తి మృతి

పొలం విషయంలో తలెత్తిన వివాదం

నిజాంపట్నం (రేపల్లె) : ఇద్దరు వ్యక్తులు కొట్టుకుని గాయపడిన సంఘటనలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని అచ్యుతాపురంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అచ్యుతాపురం గ్రామానికి చెందిన చింతా కోటేశ్వరరావు (22), అదే గ్రామానికి చెందిన కొప్పనాతి నాగూర్ మధ్య పొలం పనులకు వెళ్ళిన సమయంలో ఆదివారం సాయంత్రం ఘర్షణ తలెత్తింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఆ దాడిలో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతనిని స్థానికులు గుంటూరు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోటేశ్వరరావు మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడవులదీవి ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు.

కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష

సత్తెనపల్లి : వరకట్నం కోసం భార్యను వేధిస్తున్న వ్యక్తికి రెండేళ్ళు జైలు శిక్ష, రూ.5 వేలు అపరాధ రుసుం, అది చెల్లించనిపక్షంలో మరో మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం. జయమ్మ సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలిలా ఉన్నాయి. బెల్లంకొండ గ్రామానికి చెందిన షేక్ ఆషాబేగం దివ్యాంగురాలు కావడంతో నర్సరావుపేటకు చెందిన షేక్ కరీముల్లాకు రెండవ వివాహంగా 2011 జూన్ 20న ఇచ్చి పెళ్లి చేశారు. కొద్ది రోజులకే భర్త కరీముల్లా ఆమెను అనుమానిస్తూ వేధింపులకు గురి చేశాడు. దీంతో ఆమె 2014 అక్టోబర్ 19న బెల్లంకొండ పోలీస్ స్టేషన్‌లో భర్త షేక్ కరీముల్లా, అత్త మెహరున్నీసా, ఆడపడుచు షేక్ మస్తాన్‌బీలపై ఫిర్యాదు చేసింది. విచారణలో అత్త, ఆడపడుచులపై నేరం రుజువు కాకపోవడంతో భర్త కరీముల్లాపై 323, 498 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షుల విచారణ అనంతరం 323 నేరం రుజువుకాకపోగా 498 సెక్షన్ కింద నేరం రుజువైంది. దీంతో న్యాయమూర్తి జయమ్మ పై మేరకు తీర్పు వెలువరించారు. ఈ కేసును ఏపీపీ ఎస్.శౌరీ వాదించారు.

జంట బాంబుల పేలుడు కేసు కొట్టివేత

సత్తెనపల్లి : వారం రోజుల వ్యవధిలోనే రెండు సార్లు బాంబులు పేలిన కేసులో నేరం రుజువు కాకపోవడంతో సీనియర్ సివిల్ జడ్జి, సెషన్స్ కోర్టు సహాయ జడ్జి స్వర్ణ రవికుమార్ సోమవారం కేసు కొట్టి వేశారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని భావనారుషి నగర్‌కు చెందిన పెరుమాళ్ళ హనుమాన్ ప్రసాద్ ఇంటి ఆవరణలో 2014 జూలై 13న ఒకసారి, 20న రెండోసారి బాంబు పేలుళ్లు జరిగాయి. దీనిపై అప్పటి సత్తెనపల్లి అర్బన్ సీఐ యు.శోభన్‌బాబు సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన ఉడ్డగిరి శివరామకృష్ణ, చిన్నకోటి హరిబాబులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. వాదోపవాదనల అనంతరం నేరం రుజువు కాక పోవడంతో న్యాయమూర్తి కేసును కొట్టి వేశారు. ముద్దాయిల తరపున న్యాయవాది సయ్యద్ అబ్దుల్ రహీం కేసును వాదించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

- తాతమ్మ, ముని మనుమరాలు మృతి
- మినీ లారీని ఆటో ఢీకొనడంతో ఘటన



ఘటనా స్థలంలో విజయమ్మ మృతదేహం (అంతరచిత్రం) మృతి చెందిన చిన్నారి

తెనాలి రూరల్ : తెనాలి ఆటోనగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తాతమ్మ సహా ముని మనుమరాలు మృతి చెందింది. ఆటో డ్రైవరు, మరో ఇద్దరు ప్రయాణికులు గాయాల పాలయ్యారు. ప్రయాణికులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. ఆరు నెలల వయసున్న పసికందు మృతి చెందిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామానికి చెందిన తోడేటి శిరీష తన నాయనమ్మ తోడేటి విజయమ్మ (65), కుమార్తెలు అనన్య (4), ఇంకా పేరు పెట్టని ఆరు నెలల పసిపాపతో కలిసి దుగ్గిరాలలోని అత్త గారింటికి వెళ్లింది. తిరుగు ప్రయాణంలో సోమవారం మధ్యాహ్నం వేజండ్లకు వెళ్లేందుకు ఆటోలో బయలుదేరారు. తెనాలి ఆటోనగర్ దగ్గరకు రాగానే ప్రమాదం చోటు చేసుకుంది. ఓ మినీ లారీ తెనాలి – విజయవాడ రహదారి నుంచి ఆటోనగర్‌లోకి వెళ్లేందుకు మలుపు తిరుగుతుండగా దాన్ని ఆటో ఢీకొట్టింది. దీంతో విజయమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. శిరీష, ఆమె ఇద్దరు కుమార్తెలు, ఆటో డ్రైవర్ గాయపడ్డారు. వీరిని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ఆరు నెలల పసికందు మృతి చెందింది. తాలూకా పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎస్ఐ డి. జయకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురు దొంగల అరెస్ట్

- వేర్వేరు ఘటనల్లో పోలీసులకు చిక్కిన నిందితులు
- పరారీలో ఉన్న మరో వ్యక్తి



వివరాలు చెబుతున్న డీఎస్పీ సరిత, పక్కన ఎస్‌హెచ్‌వో, ఎస్సై. వెనుక నిలబడిన వారిలో ఇద్దరు నిందితులు



వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ ఎస్పీ తిరుపాల్, డీఎస్పీ మల్లికార్జునరావు, ఎస్సై రవీంద్ర

పట్నంబజారు (గుంటూరు) : వేర్వేరు ఘటనల్లో నలుగురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను వెస్ట్ సబ్ డివిజన్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. తన కార్యాలయంలో వెస్ట్ డీఎస్పీ కేజీవీ. సరిత మీడియాకు వెల్లడించారు. గుంటూరులోని వినోభానగర్‌కు చెందిన పఠాన్ నాగూల్ మీరాపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నాయి. వాటికి సంబంధించి ఈ ఏడాది 2017 ఫిబ్రవరిలో రాజమండ్రి జైలులో ఉన్నాడు. అక్కడ పశ్చిమ గోదావరి జిల్లా పైడిపర్రు గ్రామానికి చెందిన బండి దుర్గాప్రసాద్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ రోజుల వ్యవధిలో జైలు నుంచి ఏప్రిల్ నెలలో విడుదలయ్యారు. అక్కడి నుంచి గుంటూరును కేంద్రంగా చేసుకుని ఇళ్లల్లో చోరీలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే పాత గుంటూరులోని రాఘవనగర్‌లో ఒక ఇంట్లో రూ.50 వేలు విలువ చేసే బంగారం నగలు, సీతానగర్‌లో రూ.1.70 లక్షలు, అరండల్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలోని వల్లూరివారితోటలో సెల్‌ఫోన్, ఏటీఎం కార్డులు చోరీ చేశారు. దీనిపై దృష్టి సారించిన పోలీసులు లాడ్జి సెంటర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలు చేసినట్లు అంగీకరించారు. వారి నుంచి రూ.1.70 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గతంలో నాగుల్‌మీరాపై ఐటీ అధికారినంటూ బెదిరింపులకు దిగిన కేసు కూడా నమోదైంది. ఈ సమావేశంలో అరండల్‌పేట పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఏవీ శివప్రసాద్ పాల్గొన్నారు.

బస్టాండ్ సమీపంలో ఇద్దరు..

సెల్‌ఫోన్ దుకాణంలో చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. సీసీఎస్ అడిషనల్ ఎస్పీ బీపీ తిరుపాల్, డీఎస్పీ మల్లికార్జునరావు వివరాలను వెల్లడించారు. జూలై 20న గుజ్జనగుండ్ల సమీపంలోని ఎస్వీఎన్ కాలనీ ప్రధాన రహదారిలో ఓ సెల్ పాయింట్ తాళాలు పగులగొట్టి ల్యాప్‌టాప్, 11 సెల్‌ఫోన్లు దొంగిలించుకుపోయారు. దీనిపై సీసీఎస్ పోలీసులు దృష్టి సారించారు. పట్టాభిపురం స్టేషన్ ఎస్‌హెచ్‌వో చిట్టెం కోటేశ్వరరావు, ఎస్సై ఎస్. రవీంద్ర తదితరులు దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న నిందితులు సంపత్‌నగర్‌కు చెందిన కొత్తవారి సాయిచరణ్, షేక్ సాదిక్, నిమ్మలపేటకు చెందిన చిన్న నేరం చేసినట్లు గుర్తించారు. వీరిలో ఇద్దరు అనుమానాస్పదంగా బస్టాండ్ సమీపంలో తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించడంతో చోరీ చేసినట్లు అంగీకరించారు. వీరి నుంచి ల్యాప్‌టాప్, 3 సెల్‌ఫోన్లు రికవరీ చేశారు. మిగతావి పరారీలో ఉన్న నిందితుడి చిన్న వద్ద ఉన్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సిబ్బందిని అభినందించి, రివార్డుల కోసం సిఫార్సు చేస్తున్నట్లు అడిషినల్ ఎస్పీ, డీఎస్పీ తెలిపారు.



అమ్మ పాలే అమృతం

- పుట్టిన అరగంట లోపు పట్టించాలి
- వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

పుట్టిన బిడ్డకు తొలి ఆహారం తల్లిపాలు. నూరు శాతం పోషక విలువలున్న తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగటంలో ,ఆయుష్షును పెంచటంలో కీలక పాత్ర వహిస్తాయి. అమ్మపాలు బిడ్డకు అమృతాహారం. ప్రపంచంలో నేటి వరకు తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఏదీలేదు. ఇదే విషయాన్ని వైద్యులు కూడా ధ్రువీకరిస్తున్నారు. శిశుమరణాల నియంత్రణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ విస్తృత ప్రచారం చేపట్టింది. అందులోభాగంగా ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు మొదటి వారాన్ని తల్లిపాల వారోత్సవంగా ఐక్య రాజ్యసమితి నిర్దేశించి అమలు చేసింది. తల్లిపాల ఆవశ్యకత గురించి బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా అనే సంస్థ దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తుంది.

ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం

లబ్బీపేట (విజయవాడ తూర్పు)/ గుంటూరు మెడికల్ / ఘంటసాల(అవనిగడ్డ) :

తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం. పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించడం వల్ల శిశువుకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలతో..బిడ్డ పుట్టిన రెండు మూడు రోజుల వరకూ తల్లిపాలను ఇవ్వడం లేదని పలు సర్వేల్లో వెల్లడి కాగా, పట్టణాల్లో నివశించే వారు పాశ్చాత్య సంస్కృతితో కొందరు. బిజీలైఫ్‌లో మరికొందరు బిడ్డకు పాలివ్వడం లేదని తేలింది. ఇలాంటి చర్యల వల్ల బిడ్డలతో పాటు తాము నష్టపోతున్నామనే విషయాన్ని తల్లులు గ్రహించలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిపాలలో ఉండే పోషకాలు, బిడ్డ ఎదుగుదలపై చూపే ప్రభావం గురించి అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతిఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకూ వారోత్సవాలు నిర్వహిస్తోంది.

శిశుమరణాలు నివారించవచ్చు

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో డయేరియా ఇతర కారణాలతో శిశు మరణాలు సంభవిస్తున్నాయి. యూనిసెఫ్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సైతం అధికంగానే శిశు మరణాల కేసులు నమోదవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఎక్కువ మంది శిశువులకు ఇన్‌ఫెక్షన్లు రావడం, పుట్టగానే కామెర్లు, శ్వాసకోశవ్యాధులతో మరణాలు సంభవిస్తున్నట్లు యూనిసెఫ్ పేర్కొంది. పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించడం ద్వారా నెలలోపు శిశువుల్లో సంభవిస్తున్న మరణాలను 50 శాతం వరకూ తగ్గించవచ్చునని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

తల్లిపాలతో ప్రయోజనాలెన్నో..

- మొదటి ఆరు నెలలు ఎటువంటి డబ్బాపాలు పట్టించకుండా, తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.
- సాధారణ ప్రసవం అయితే పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలి. సిజేరియన్ అయితే నాలుగు గంటల లోపు ఇవ్వాలి.
- తల్లి పాలలో అన్ని పోషక పదార్థాలూ సమపాళ్లలో ఉంటాయి. వ్యాధి నిరోధక శక్తిని కూడా పెంపొందిస్తాయి. తల్లిపాలు తాగిన శిశువుల్లో యాండీబాడీస్ వృద్ధి చెంది ఇన్‌ఫెక్షన్స్, నిమోనియా, డయేరియా వంటి వ్యాధులు సోకకుండా నివారిస్తాయి.
- తల్లిపాలు మెదడు ఎదుగుదలకు దోహదం చేయడంతో జ్ఞాపకశక్తి పెంపొందుతోంది. తల్లిపాలు తాగినపిల్లల్లో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయి.
- పసిబిడ్డకు ప్రధాన శత్రువు చలి. బిడ్డను ఒడిలో ఉంచుకొని పాలివ్వడం ద్వారా తల్లి శరీరం నుంచి శిశువుకు అవసరమైన వేడి అందుతుంది. పాలు ఇవ్వడం వలన తల్లీబిడ్డ మధ్య ఆప్యాయత, అనుబంధం కూడా పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
- బిడ్డకు పాలిచ్చే మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, రక్తహీనత, ఎముకల బలహీనత వంటి జబ్బుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉంది.
- ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి పెంచడంతో పాటు, శిశువు జీర్ణాశయ అభివృద్ధికి దోహదపడే పదార్థాలు విటమిన్-ఎ అధిక మోతాదులో ఉంటాయి.
- శిశువు మొట్టమొదటిగా విసర్జించే నల్లటి మెకోనియం అనే మలంతో పాటు, పచ్చకామెర్లు కలిగించే బెలూరుబిన్ అనే పదార్థం కూడా త్వరగా విసర్జించేలా ముర్రుపాలు దోహదపడతాయి. దీంతో బిడ్డకు మొదటి వారంలో కలిగే పచ్చకామెర్లను నివారించవచ్చు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠం



బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవి. పుట్టిన అరగంటలో తాగించే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో నవజాత శిశువుల్లో సోకే ఇన్‌ఫెక్షన్స్‌తో పాటు, డయేరియా వంటి వ్యాధులను నివారిస్తాయి. తల్లిపాలు తాగిన పిల్లలు చురుగ్గా, తెలివితేటలతో ఉంటారు. బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకూ కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. బిడ్డకు పాలివ్వడం వలన తల్లీ బిడ్డల మధ్య అనుభందం పెరుగుతుంది. బిడ్డకు పాలిచ్చే తల్లుల్లో బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయనేది అధ్యయనాల్లో తేలింది.

– డాక్టర్ ఎన్ఎస్ విఠల్‌రావు, ప్రొఫెసర్, పిల్లల వైద్య విభాగం

తల్లి పౌష్టికాహారం తీసుకోవాలి



మహిళలు గర్భం దాల్చగానే బిడ్డ ఎదుగుదల కోసం , ఆరోగ్యవంతమైన సంతానం పుట్టేందుకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. కాన్పు అయిన వెంటనే చీము పడుతుందనే అపోహతో చాలా మంది కాఫీ, టీలు ఇస్తారు. కారం అన్నం పెడతారు. ఇది మంచి పద్ధతి కాదు. వాటిని పక్కనపెట్టి ముందు తల్లికి పాలు ఇవ్వాలి. ప్రతిరోజూ అరలీటరుకు పైగా బిడ్డకు పాలిచ్చే తల్లులు పాలు తాగాలి. పాలతోపాటుగా గుడ్డు, మాంసపు కృత్తులు ఉన్న ఆహారం తీసుకోవాలి. టీబీ, హెచ్ఐవీ లాంటి జబ్బులు ఉన్న వారు పాలు ఇవ్వకూడదు. తల్లి బిడ్డకు ఎంతపాలు ఇస్తే తనకు అంతమంచిది. ఒకరొమ్మునుంచే కాకుండా రెండు రొమ్ముల నుంచి సమానంగా బిడ్డకు పాలుపట్టాలి.

– బి.వి.రవికుమార్, గుంటూరు జీజీహెచ్ చీఫ్ డైటీషియన్

జీఆర్పీ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముష్కాన్



బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు

రైల్వేస్టేషన్ (విజయవాడ): రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్న వీధిబాలలను ఆపరేషన్ ముష్కాన్‌లో భాగంగా సోమవారం రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారి తల్లిదండ్రులకు అప్పగించారు. కొందరిని వారివారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేయగా మరికొందరిని చైల్డ్ లైన్ ప్రతినిధులకు అప్పగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు మాట్లాడుతూ బాలల సంరక్షణమనందరి బాధ్యతన్నారు. రైల్వే స్టేషన్‌లో ఇంటి నుంచి పారిపోయి వచ్చిన 90 మందిని వారి వివరాలు తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా , తల్లిదండ్రులు లేని మరికొంతమందిని నవజీవన్ బాలభవన్, ఎస్.కె.సి.వి చిల్డ్రన్స్ ప్రతినిధులకు అప్పగించామన్నారు. ఆపరేషన్ ముష్కాన్ విజయవంతం చేయడానికి కృషి చేసిన రైల్వే డీఎస్పీ సత్తిబాబు, సీఐ రత్నరాజుల బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ సీహెచ్ .సురేష్ జీఆర్పీ రాజమండ్రి సీఐ టి.శ్రీనివాసరెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, నవజీవన్ బాలభవన్ సభ్యులు బాలశౌరి, చైల్డ్‌లైన్ ప్రతినిధులు అరవ రమేష్ పాల్గొన్నారు.

ఎన్నాళ్లు తిప్పించుకుంటారు?



తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో బాధితుల నుంచి అర్జీలు తీసుకుంటున్న ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు

- నమ్మి భూములు ఇచ్చినందుకు నట్టేట ముంచుతారా?
- సీఆర్డీఏ కార్యాలయంలో బాధితుల ఆవేదన

తుళ్లూరు : ఎన్నాళ్లు కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటారు. రాజధాని వస్తుందని అధికారులు చెబితే వారి మాటలు విని భూములు ఇచ్చినందుకు మమ్ములను నట్టేటా ముంచుతారా? చిన్న చిన్న సమస్యలు పరిష్కరించానికి ఏళ్లతరబడి తిరగాలా?అధికారులు తప్పులు చేసినా బాధ్యత రైతులదేనా?రికార్డుల ప్రకారం కాకుండా భూములు కొలతలు తేడాలు చేసింది చాలక మమ్ములను రోగాలు పాలు చేస్తున్నారు. ఎప్పటికి మా సమస్యలు పరిష్కరిస్తారని బాధిత రైతులు సీఆర్‌డీఏ అధికారులను నిలదీశారు. అర్జీలు పరిశీలించి సంబంధిత రికార్డులు పరిశీలించి తగు న్యాయం చేస్తామని సీఆర్డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు బాధితులకు సమాధానం చెప్పి పంపారు. పలువురు రైతులు వారి ఆవేదనను సాక్షికి వివరించారు.వారి మాటలలోనే...

అంధురాలికి అన్యాయం చేస్తున్నారు



నా భార్య నాగేంద్రం అంధురాలు. ఆమెకు పుట్టింటి ఆస్తిగా సర్వే నంబర్ 167–సి లో 61 సెంట్లు వచ్చింది. దీనిలో ఇల్లు, గేదెల చావిడి ఉన్నా యి. సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌తో పా టు అందరూ పరిస్థితి స్వయంగా చూసి న్యాయం చేస్తామన్నారు.ఇంతవరకు న్యాయం చేయలేదు. నా వయసు మీదపడింది. అంధురాలి ఆస్తిని కాపాడుకోలేక పోతున్నాను. ఈ దిగులుతో మంచం పట్టేలా ఉన్నాను.

– గూడూరు ప్రసాదరావు,అబ్బురాజుపాలెం రైతు

అధికారుల తప్పుకు మేము బలవుతున్నాం



సర్వే నంబర్ 37 లో 11 ఎకరాల 88 సెంట్లు ఉంది. కొలతలు అన్నీ సక్రమంగా ఉన్నాయి. రికార్డుల్లో సరిపోయాయి. ఏమి జరిగిందో తెలియ దు. రికార్డులలో లేని సర్వే నంబర్ 37–2 అని కొత్తగా ఓ సర్వే నంబర్ ను అధికారులు సృష్టించారు. దానికోసం 30 సెంటు కావాలని మా భూముల లెక్కలు తేల్చకుండా రెండేళ్లుగా ఏడిపిస్తున్నారు. ఎవరికి మా గోడు వినిపించాలో అర్థం కావడంలేదు.

– మైనేని శ్రీనివాసరావు, దొండపాడు రైతు

కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. మహా శివరాత్రికి ముందు హడావుడిగా ప్రారంభించి కొంత మేర పూర్తి చేశారు. ఆ తర్వాత కదలిక లేదు. తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారు...ఎప్పుడు పూర్తి చేస్తారు ? అనే దానిపై భక్తులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.


అసంపూర్తిగా ఉన్న క్యూ కాంప్లెక్స్

కోటయ్యా.. ఇంకెప్పుడయ్యా !

- కోటప్పకొండపై రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు
- ఐదు నెలలుగా కనిపించని పురోగతి

నరసరావుపేట రూరల్ :

రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్లకు రెండు నెలల ముందు రూ. రూ.3 కోట్లతో పలు అభివృద్ధి పనుల్ని చేపట్టారు. హడావుడిగా ముగించాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఆలయ గాలిగోపురం ఎదురుగా ఉన్న త్రిముఖ శివలింగాన్ని తొలగించి దాని స్థానంలో మూడు అంతస్తులతో కూడిన భారీ త్రిముఖ శివలింగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రూ.కోటితో ఈ పనులు చేపట్టారు. ప్రస్తుతం 80శాతం పూర్తయ్యాయి. రూ.2కోట్లతో క్యూలెన్, రిటైనింగ్ వాల్ నిర్మాణం నత్తనడక నడుస్తున్నాయి. మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న క్యూలైన్‌లో ఇప్పటికి


కొండచరియలు విరిగి పడకుండా నిర్మిస్తున్న సైడ్‌వాల్

రెండు అంతస్తులకు శ్లాబ్ పూర్తయింది. ధ్యాన మందిరం వెనక ఉన్న కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉందని రిటైనింగ్ వాల్‌ను నిర్మిస్తున్నారు. ఇది కూడా నిర్మాణ దశలోనే ఉంది.

మళ్లీ తిరునాళ్ల నాటికేనా ?

మహా శివరాత్రి సందర్భంగా కోటప్ప కొండకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. భక్తుల్ని ఆకర్షించేందుకు కొండపై జరిగే అభివృద్ధి ఏటా పలు అభివృద్ధి పనుల్ని చేపట్టి తిరునాళ్ల నాటికి పూర్తి చేసేవారు. ఈసారి ప్రచారం కోసం హడావుడిగా ప్రారంభించి పూర్తి చేసే క్రమంలో నాణ్యతను గాలికొదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వచ్చే మహా శివరాత్రి కోసం పనుల్ని చేపట్టకుండా నిలిపి వేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

వారం రోజుల్లో ప్రారంభిస్తాం

పనుల్ని వారం రోజుల్లో ప్రారంభిస్తాం. క్యూ కాంప్లెక్స్, త్రిముఖ శివలింగం నిర్మాణం 70 శాతం పూర్తయింది. మిగతా పూర్తి చేయడానికి 3 నెలల సమయం పడుతుంది. శివరాత్రి నాటికి పూర్తి చేస్తాం.

– శ్రీనివాసరావు, డీఈ, దేవాదాయ శాఖ

అవకతవకలపై విజిలెన్స్‌తో విచారణ చేపట్టాలి

నరసరావుపేట : కోటప్పకొండ ఆలయ ఈవో డి.శ్రీనివాసరావు నిర్వాకాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలయానికి సరఫరా చేస్తున్న కిరాణా సరుకులు, పూలు, పూజారుల నియామకంపై అనేక అవతకవకలు జరిగాయన్నారు. వీటిపై విజిలెన్స్ విచారణ నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. అభివృద్ధి కమిటీ సభ్యులమైన తమకు సమాచారం ఇవ్వకుండానే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో అభివృద్ధి కమిటీ సభ్యులు అనుమోలు వెంకయ్య చౌదరి, కొత్తూరి సుబ్బారాయుడు, చెరుకూరి ప్రసాదు మాట్లాడారు. స్పీకర్ డాక్టర్ కోడెల ఆలయ అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నా అందుకు తగ్గట్లుగా ఈవో సహకరించట్లేదని, దీని వల్ల అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. ఆలయంలో అనధికారికంగా అనేకమంది పనిచేస్తున్నా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో పనిచేసిన ఈవోలు నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు కల్పించిన వారిపై చర్యలు తీసుకోకుండా వారిని కొనసాగిస్తూ జీతాలు అందజేస్తున్నారన్నారు. అర్హత లేకపోయినా ప్రభుత్వ ఉత్తర్వులు లేకపోయినా అర్చకుల్ని కొనసాగిస్తున్నారన్నారు. అభివృద్ధి కమిటీ ఏర్పడి 18 నెలలు గడిచినా ఇప్పటివరకు తమకొక కార్యాలయం కూడా ఇవ్వలేదని తెలిపారు. కిరాణా వస్తువులు గతంలో నరసరావుపేట నుంచే సరఫరా అయ్యేవని, ఇప్పుడు తెనాలి కాంట్రాక్టర్ నుంచి చేయించుకుంటున్నారన్నారు. పూల సరఫరాలో కూడా పారదర్శకత ఉండట్లేదన్నారు. ఇప్పటికైనా అక్రమ ఉద్యోగుల్ని తొలగించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఈవోను వారు కోరారు. విజిలెన్స్ విచారణ నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు బెల్లంకొండ పిచ్చయ్య, ఆర్.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో కోటప్పకొండ అభివృద్ధి కమిటీ సభ్యులు

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

పట్నంబజారు : అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందడంపై పట్టాభీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. నేతాజీనగర్‌లో నివాసం ఉండే గడిబోయిన శివకోటేశ్వరి (40) భర్త నరసింహారావు నిత్యం మద్యం సేవించి వేధింపులకు గురి చేస్తుంటాడు. కుమారుడు రాజేష్ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి శివకోటేశ్వరి ఉరి వేసుకుని మృతి చెందింది. కొడుకు రాజేష్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కిరోసిన్ డబ్బాతో అంగన్‌వాడీ ఆయా దీక్ష

యడ్లపాడు రచ్చబండ సెంటర్ చౌరస్తాలో కలకలం

యడ్లపాడు : స్థానిక రచ్చబండ సెంటర్ చౌరస్తాలో అంగన్‌వాడీ హెల్పర్ మాధవి కిరోసిన్ డబ్బాతో మౌన దీక్షను చేపట్టడంతో కలకలం రేగింది. యడ్లపాడు ఓసీ అంగన్‌వాడీ కేంద్రంలో తాను ఆయాగా పని చేస్తున్నానని, కార్యకర్తా, సూపర్‌వైజర్లు ఇబ్బంది పెడుతున్నారంటూ ఆరోపించారు. మిట్ట మధ్యాహ్నం సుమారు అర్ధగంట నడిరోడ్డుపై కూర్చోవడంతో ట్రాఫిక్ నిలిచింది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని సమస్యల్ని పరిష్కరిస్తామని నచ్చజెప్పారు. రోడ్డు మధ్య నుంచి తీసుకొచ్చి రచ్చబండపై కూర్చోబెట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లను పిలిపించారు. అక్కడి నుంచే నాదెండ్ల సెక్టార్ సీడీపీవో సులోచనతో ఫోన్ ద్వారా మాట్లాడించారు. సమస్యలు ఏవైనా ఉంటే తనతో చెప్పాలని, ఆందోళన చేయవద్దని మాధవీని ఆమె కోరారు. అక్కడ ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.


నడి వీధిలో కిరోసిన్ డబ్బాతో కూర్చున్న అంగన్‌వాడీ ఆయా మాధవి

ఉద్యోగులు సీట్లు మారకపోతే క్రమశిక్షణ చర్యలు

జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరిరాజునాయుడు

సాక్షి ఎఫెక్ట్..

గుంటూరు మెడికల్ : కొత్తగా కేటాయించిన సీట్లలో ఉద్యోగులు ఆగస్టు 1 నుంచి కూర్చోవాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ దేవనబోయిన శౌరిరాజునాయుడు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ అసిస్టెంట్లు ఆర్. ఆనందరవికుమార్, ఎం.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్లు జి.తిరుపతిరావు, జి.నాగరాజు, సీహెచ్. సుశీల్‌కుమార్, వి. కార్తిక్, షేక్ గాలీబ్‌ల సీట్లను జూలై 6న మారుస్తూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు నూతన సీట్లలో చేరకుండా తమకు ఇష్టం లేని సీట్లు కేటాయించారంటూ ఆరోపణలు చేస్తూ ఎక్కడివారు అక్కడే ఉండిపోయారు. దీంతో సాక్షి జిల్లా ఎడిషనల్‌లో ఈనెల 29వ తేదీన ‘ పెద్దాసుపత్రిలో సీట్ల మార్పు రగడ’ శీర్షిక పేరుతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన డాక్టర్ రాజునాయుడు సోమవారం ఆగస్టు 1 నుంచి కేటాయించిన సీట్లలో కూర్చోవాలని ఆదేశాలు జారీ చేశారు.

మెట్ల నుంచి జారిపడి యువకుడి మృతి



గుంటూరు రూరల్ : మెట్ల నుంచి జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గోరంట్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గోరంట్ల గ్రామంలోని శ్రీలక్ష్మి అపార్ట్‌మెంట్‌లో అదే గ్రామానికి చెందిన కనకరాజు డేవిడ్ రాజు వాచ్‌మన్ ఉండటంతో పాటు తాపీ పని కూడా చేస్తుంటాడు. అతడికి ఏసురాజు(21) అనే కుమారుడు ఉన్నాడు. అతడికి పోలియోతో పాటు ఫిట్స్ కూడా ఉన్నాయి. డేవిడ్ రాజు అపార్ట్‌మెంట్‌లోని 5వ అంతస్తులో పని చేస్తుండగా, అతడికి సాయం చేయడానికి ఏసురాజు వెళుతూ మూడో అంతస్తులో ఫిట్స్ రావడంతో మెట్ల నుంచి జారి కిందకు పడ్డాడు. తండ్రి క్షతగాత్రుని చికిత్స నిమ్తితం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి మృతదేహాన్ని అప్పగించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైల్వే స్టేషన్‌లో పసికందు మృతదేహం లభ్యం

లక్ష్మీపురం : గుంటూరు రైల్వేస్టేషన్‌లోని 1 నంబర్ ప్లాట్‌ఫారం మీద గుర్తు తెలియని వ్యక్తులు పసికందు మృతదేహాన్ని సోమవారం వదిలేసి వెళ్లారు. రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం గుంటూరు సమగ్రాసుపత్రికి తరలించారు. సీసీ కెమేరాలు పరిశీలించి మృతదేహాన్ని వదిలిపెట్టి వెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జీఆర్పీ సీఐ రమేష్‌బాబు తెలిపారు. వివరాలు తెలిసిన వారు 4వ నంబర్ ప్లాట్‌ఫారంపై ఉన్న స్టేషన్‌లో సమాచారం అందించాలని ఆయన కోరారు.

పోలీసుల అదుపులో నిందితులు ?

- 16 గంటల్లోపు ఆంజనేయులు హత్యను ఛేదించిన పోలీసులు

గుంటూరు ఈస్ట్ : చాకలిగుంట సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన కాట్రగడ్డ ఆంజనేయులు హత్య కేసులో నిందితుల్ని పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు సమాచారం. నేర ప్రవృత్తి ఉన్న ఆంజనేయులు చాకలిగుంట ప్రాంతంలో పలువురితో గొడవలు పడ్డాడు. ఈనేపథ్యంలో కొంతకాలంగా అమరావతి రోడ్డులోని ఓ కాలనీకి తన నివాసాన్ని మార్చాడు. అయితే బొడ్డు రమేష్ అనే పాత మిత్రుడికి, ఆంజనేయులు మధ్య ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. దీని దగ్గర ఇద్దరికీ గొడవలు పెద్దవి అయ్యాయి. ఆదివారం ఆంజనేయులు తన మిత్రుడితో కలిసి చాకలిగుంట సమీపంలోని ఓ ఇంట్లో శుభ కార్యానికి హాజరయ్యాడు. ఆంజనేయులు కదలికలు కొంతకాలంగా రెక్కీ నిర్వహించిన బొడ్డు రమేష్ తన అనుచరులైన భరత్ నాయక్, మీర్ బాషా, మాలసాయి మహేంద్ర, మంద మార్క్‌లతో కలిసి ఆటోలో వేట కొడవలి, మారణాయుధాలతో చాకలిగుంటకు వెళ్లాడు. ఆంజనేయులు భోజనం ముగించుకుని రోడ్డు మీదకు రాగానే నిందితులు అతనిపై దాడి చేసి కళ్లలో కారం కొట్టి వేట కొడవళ్లతో మెడ నరికి హత్య చేశారు. ఆటోలో పరారైన నిందితులు అనంతరం కారులో చెన్నై వైపు పయనమయ్యారు. పోలీసులు రంగంలోకి దిగి వివిధ కోణాల్లో విచారించారు. నిందితులు చెన్నై వైపు కారులో వెళ్లినట్లుగా నిర్ధారించుకున్నారు. పట్టుకునేందుకు పలు బృందాల్ని నియమించారు. సోమవారం మధ్యాహ్నం నెల్లూరులో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

హరికథ... చేతిలో చిడతలు, కాళ్లకు గజ్జెలు, మెడలో పూల హారం.. 'హరిలో రంగ హరి' అంటూ గంటలకొద్దీ నిలబడే హరికథలు చెప్పాలి. కష్టసాధ్యమయ్యే ఈ హరికథలు సునాయాసంగా చెబుతూ ఉన్నతస్థాయికి చేరుకున్నారు హరికథా భాగవతారిణి నేమాని నాగలక్ష్మి. భక్తితో పాటు తరగని కీర్తిని ఆర్జించారు. రాజమండ్రికి చెందిన నాగలక్ష్మి విజయవాడలో భక్తరామదాసు హరికథ వినిపించడానికి వచ్చిన సందర్భంగా 'సాక్షి'తో కొద్దిసేపు మాట్లాడారు.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

Me మీ... నేమాని నాగలక్ష్మి



హరికథే స్ఫూర్తి.. తరగని భక్తి..

ఏడో ఏట నుంచే..

హరికథా పితామహుడు ఆదిభొట్ల నారాయణదాసు హరికథకు రాచబాట వేశారు. ఎంతోమంది హరికథలు చెబుతూ ఆ కళను బతికిస్తున్నారు. 'నా ఏడో ఏట సుభద్రా కల్యాణంతో నా హరికథా జీవితం ప్రారంభమైంది' అని వివరించారు నేమాని సుభద్ర. హరికథలు చెప్పేవారి మీద కొంత చులకన భావం సమాజంలో ఉంది. అలాంటి ముద్ర తన మీద పడకుండా ఉన్నతస్థాయికి చేరుకున్నారామె. తాతగారు సుసర్ల సోమశేఖర శర్మ భాగవతుల ప్రోద్బలంతో హరికథలు చెప్పడం ప్రారంభించారు.

10వేల హరికథలు

'అతికష్టంగా ఉండే శ్రీనగజాతనయం కీర్తన తాతగారు నాకు నేర్పారు. నేను చాలా తొందరగా నేర్చుకున్నాను. మొదటి కథ అంబడాజీపేట కన్యకాపరమేశ్వరి దేవాలయంలో 5 గంటలపాటు చెప్పాను. ఆ చిన్నవయసులో నాకేమీ అలసట అనిపించలేదు.' అన్నారు నాగలక్ష్మి. ఈమె ఎక్కువగా భక్తరామదాసు, అన్నమయ్య, త్యాగయ్య, మీరా కథలు చెబుతారు. సంస్కృతంలో బీఏ పూర్తిచేశారు. ఇన్ని హరికథలు చెప్పిన అనుభవంతో 'జగద్గురువు ఆదిశంకరుల కథ'ను స్వయంగా రచించారు. అప్పుడప్పుడు సంగీత కచేరీలు చేస్తారు. ' నేను దైవబలంతో ఇప్పటివరకు సుమారు 10వేల వరకు హరికథలు చెప్పాను.' అంటారు నాగలక్ష్మి.

మణిమకుటాలెన్నో...

నాగలక్ష్మి 'హరికథాభారతి' బిరుదు పొందే స్థాయికి ఎదిగారు. 'బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో పార్వతీ కల్యాణం హరికథ చెప్పినప్పుడు వారు నాకు ఆ బిరుదు ఇచ్చారు. విజయనగరం సంగీత కళాశాలలో అన్నమయ్య జీవిత చరిత్ర చెప్పినప్పుడు 'గానకోకిల' బిరుదు అందజేశారు. హైదరాబాద్‌లో నా హరికథ పూర్తికాగానే సుమారు 10 నిమిషాల పాటు నిలబడి తప్పట్లు కొడుతూ నాకు బ్రహ్మరథం పట్టారు. మరిచిపోలేని సంఘటన ఇది. భిలాయ్ స్టీల్ ప్లాంట్ 'హరికథా చూడామణి' బిరుదు ఇచ్చారు.' అని తన గురించి చెప్పారు నాగలక్ష్మి. ఇద్దరు మగపిల్లల తల్లి అయిన నాగలక్ష్మి బాల్యంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కోసారి పిల్లల్ని స్టేజీపై పక్కన పడుకోబెట్టి కథలు చెప్పేవారు.

జనం కోసం కాదు.. జనార్థనుడి కోసం..

ఒకసారి తాతగారు 'మా మనవరాలు పార్వతీ కల్యాణం కథ చెబుతుంది' అని మాట ఇచ్చేశారు. దాంతో నేను ఆ కథ పదిహేను రోజుల్లోనే నేర్చుకోవాల్సి వచ్చింది. భగవదనుగ్రహం వల్ల ఈరోజు ఈస్థాయికి వచ్చాను. ఒకసారి నాకు హిస్టెక్టమీ సర్జరీ అయిన పదిహేను రోజులకే కథ చెప్పాల్సి వచ్చింది. ఆరోజు మాత్రం కూర్చుని కథ చెప్పాను. నా కథలు ప్రజల కోసం కాదు, పరమేశ్వరుడి కోసమని భావిస్తాను. ఆడవారిలో త్యాగరాజు కథ ఎక్కువసార్లు చెప్పింది నేనే. – నేమాని నాగలక్ష్మి

కాలం కాంతిపుంజంలా పరిగెడుతున్నా.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతున్నా.. ఇంకా గంటలకొద్దీ క్యూల్లో నిలబడి ఆ బిల్లు, ఈ బిల్లు కట్టాల్సిందేనా? అంటే.. అవసరమే లేదంటోంది 'మీ చేతిలో మీ సేవ' యాప్. ఒక్క క్లిక్‌తో మన చేతిలోకి చేరి అన్ని రకాల సేవలను ఉచితంగా అందిస్తోంది. మరి.. ఈ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి? దీనిద్వారా మనం ఎలాంటి సేవలను పొందవచ్చు.. అంటే..



చిలకలూరిపేట రూరల్ : మీ చేతిలో మీ సేవ.. కొత్తగా అందుబాటులోకి వచ్చిన అప్లికేషన్ పేరు ఇది. దీనిద్వారా 150 రకాల సేవలను పొందవచ్చు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు ఎప్పుడూ ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇలాంటి వాటిని అధిగమించి రెవెన్యూ, ఇతర సేవలను సులభతరం చేసి, నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఇందులో మనకు అవసరమైన భాషను వినియోగించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ యాప్ ద్వారా ప్రస్తుతం కొన్ని ఐకాన్‌లు మాత్రమే అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఇప్పటి వరకు 7వేల మందికి పైగా వినియోగించినట్లు తెలుస్తోంది.

అందుబాటులో ఉన్నవి..

బిల్ పేమెంట్‌లు, సర్వీసులు, మొబైల్, టీడీహెచ్, రీచార్జి, పోస్ట్‌పెయిడ్, ల్యాండ్‌లైన్ బిల్లుల చెల్లింపులు, నగదు బదిలీ, ట్రాఫిక్ చలానా, ఇతర బిల్లులు, ప్రభుత్వ సమాచారం, దేవదాయ శాఖలోని స్వామివారి టికెట్లు, గదుల కేటాయింపు, ట్రావెల్స్ టికెట్లు, బుకింగ్ సర్వీసులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ప్రభుత్వ వైద్యశాఖ, ఆర్టీసీ, గ్యాస్, బీమా బిల్లులు, విద్యార్థుల స్కాలర్‌షిప్ వివరాలు, విద్యుత్ బిల్లులు, ప్రభుత్వ పథకాలు, నీటి బిల్లులు తదితర వాటి గురించి పూరిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి.

యాప్‌లో రెవెన్యూ సేవలు



"రెవెన్యూ విభాగంలోని అన్ని రకాలకు చెందిన సేవలను 'మీ చేతిలో మీ సేవ' యాప్‌లో ఉన్నాయి. విద్యార్థులు కోరుకునే అన్ని ధ్రువీకరణ పత్రాలు దీనిద్వారా అందిస్తాం. ఆలస్య జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, రైతులకు చెందిన అడంగల్, వన్‌బీ, పహాణీ తదితర వాటిని యాప్ ద్వారా అర్జీ చేసిన వెంటనే ఆన్‌లైన్ ద్వారా అందిస్తాం. – అళహరి వెంకట సురేష్‌కుమార్, డెప్యూటీ తహసీల్దార్, చిలకలూరిపేట"

వీఐపీ ఘాట్ క్లోజ్



కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వీఐపీ ఘాట్ పట్టుమని ఏడాది కూడా కాకుండానే నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఫలితంగా ఘాట్‌ను మూసివేశారు. కృష్ణా పుష్కరాల నేపథ్యంలో గత ఏడాది కోట్లాది రూపాయలు వెచ్చించి వీఐపీ ఘాట్, దుర్గాఘాట్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. పుష్కర పనుల్లో నాణ్యత లేకపోవడం, నిర్వహణ బాధ్యతలు ఎవరికీ పట్టకపోవడంతో వీఐపీ ఘాట్‌లోని స్టీల్ బారికేడ్లు వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన స్టీల్ గేట్‌ను జాలర్లతో వెతికించి గట్టున ఓ చెట్టుకు కట్టేశారు. మరోవైపు యాత్రికులెవరూ వీఐపీ ఘాట్‌లోకి దిగి పుణ్యస్నానాలు చేయకుండా తాళ్లు అడ్డు కట్టారు. ఇతర స్నానఘాట్‌లో పుణ్యస్నానాలు చేసిన భక్తులు, యాత్రికులు ఈ తాళ్లపై దుస్తులు ఆరబెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పుష్కర స్నాన ఘాట్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని భక్తులు కోరుతున్నారు. – ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)



'ఏకో'దంతాయ ధీమహే..

మనిషిని సృష్టించి.. ప్రాణంపోసేది పరమాత్మ అయితే, ఆ దైవానికే అందమైన రూపమిచ్చి సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నారు వీరు. కష్టాన్నే పెట్టుబడిగా, శ్రమనే ఆయుధంగా మలచుకుని పరమాత్మకు ప్రాణంపోస్తున్నారు. పర్యావరణానికి మంచిచేసే మట్టి



స్మార్ట్‌ఫోన్ తీసుకుని అందులో ప్లేస్టోర్ ఓపెన్ చేయాలి. ఇందులో మీసేవ యాప్ అని టైప్‌చేస్తే మీ సేవ ఐకాన్ కనిపిస్తుంది. ఐకాన్‌పై డబుల్ క్లిక్ చేస్తే యాప్ ఇన్‌స్టాల్ అవుతుంది. తర్వాత యాప్‌ను ఓపెన్ చేసి ముందుగా సైన్‌యాప్‌పై క్లిక్‌చేసి పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు నాలుగు అంకెల్ పాస్‌వర్డ్ వస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయిన యాప్ ఐకాన్‌ను ఓపెన్‌చేసి ఫోన్ నంబర్ నమోదుచేసి సబ్‌మిట్ క్లిక్ చేస్తే పనిచేయడం ప్రారంభిస్తుంది. సర్వీసులకు సంబంధించిన ఫీజులు నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చు. టాప్ అప్ చేసుకుంటే నేరుగా యాప్ ద్వారా ఫీజులు బదిలీ అవుతాయి.

యాప్‌ను ఇలా స్టార్ట్ చేయాలి



మీ చేతిలో మీ సేవ

యాప్ అందించే సేవల వివరాలు



- రెవెన్యూ శాఖలకు చెందిన సమాచారం, ధ్రువీకరణ పత్రాలు అవసరమైతే ఈ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుని పొందే అవకాశం ఉంది.
- సర్వీస్ ఐకాన్‌పై క్లిక్‌చేస్తే, కేటగిరి–ఏ కింద రెవెన్యూ రికార్డులకు చెందిన సమాచారం లభిస్తుంది.
- ఆర్‌వోఆర్, అడంగల్, పహాణీ, వన్‌బీ, అమరావతి సమాచారం, కొత్త ఓటరు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ఉంటుంది. కేటగిరి–బీలో ప్రభుత్వ సేవల గురించి పూర్తి వివరాలు వెల్లడిస్తుంది.
- ఇంటెన్సివ్ మంజూరు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ జారీ, ఆదాయ, ఈబీసీ, ఓబీసీ సర్టిఫికెట్ జారీ, రేషన్‌కార్డు సరెండర్, రేషన్ కార్డు ట్రాన్స్‌ఫర్, లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్, డెత్, వ్యవసాయ, దేవాదాయ శాఖలకు చెందిన పూర్తి సమాచారం తెలియజేస్తుంది.
- వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు, సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం సబ్సిడీలపై అందిస్తున్న విత్తనాలు, ఎరువులు వాటి పంపిణీ తీరు తదితర వాటిని వివరిస్తుంది.
- ఈ యాప్ ద్వారా అర్జీ చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల రూముల బుకింగ్‌లూ దీనిద్వారా పొందవచ్చు.
- అత్యవసర ఫోన్ నంబర్‌లు, ఆంధ్రప్రదేశ్, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాల వివరాలు, ఆర్టీసీ డిపోలు, పోలీస్‌స్టేషన్‌లు, ప్రభుత్వ వైద్యశాలలు, ప్రభుత్వ పథకాలు, ప్రోగ్రామ్‌లు, బ్లడ్‌బ్యాంక్‌ల వివరాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్ పథకాలు అమల్లో ఉన్న వాటిని తెలియజేస్తుంది.
- మీ సేవ దరఖాస్తు స్థితి, వాతావరణ సమాచారం, బిల్లుల చెల్లింపులు, సేవల కింద విద్యుత్ బిల్లులు, ఆధార్‌కార్డు సేవలు, గ్యాస్ బిల్లులు, బీమా బిల్లులు, నీటి బిల్లులు చెల్లించవచ్చు.

పహాణీ తదితర







...న రూప ...యుధంగా ...చేసే మట్టి

వినాయక విగ్రహాలను తయారుచేస్తూ ఆకట్టుకుంటున్నారు పెనమలూరు సెంటర్‌లోని కార్మికులు. కోల్‌కతా నుంచి వచ్చిన వీరు విగ్రహాల తయారీకి కేవలం మట్టి, గడ్డిని మాత్రమే వినియోగిస్తున్నారు. *ఫొటోలు : నడిపూడి కిషోర్, విజయవాడ*

అతిపిన్న వయసులో విశ్వనాథ వారిపై కవిత రాశారాయన. సంస్కృతాంధ్ర భాషల్లో ఎంఏలు, పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఒకే కళాశాలలో 39 ఏళ్లు పనిచేసిన అరుదైన రికార్డు ఆయన సొంతం. భాషాప్రవీణ పూర్తికాగానే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. విజయవాడలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనను సత్కరించింది.

- ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

Timely సందర్భం



పాలపర్తి శ్యామలానంద ప్రసాద్

పాలపర్తి.. తెలుగు కీర్తి..

■ అచ్చతెలుగు అవధాని ■ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ

భాషాప్రవీణతోనే ఉద్యోగం

1979లో సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో అధ్యాపకుడిగా తన 21వ ఏట ఉద్యోగ జీవితం ప్రారంభించారు. కళాశాలలో పనిచేస్తూనే ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు, ఎంఏ సంస్కృతం పూర్తిచేశారు. ఆ తరువాత ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి తెలుగులో పీహెచ్‌డీ, తిరుపతి సంస్కృత విద్యాపీఠం నుంచి సంస్కృతంలో పీహెచ్‌డీ అందుకున్నారు. భాషాప్రవీణతో ఉద్యోగంలో చేరిన ఏకైక వ్యక్తి పాలపర్తి శ్యామలానంద ప్రసాద్.

అచ్చతెలుగు అవధాని

అచ్చతెలుగు అవధానం చేసిన మొట్టమొదటి వ్యక్తి పాలపర్తి. దేశవిదేశాల్లో సుమారు 500కుపైగా అవధానాలు చేసి మెప్పించారు. అమెరికాలో అసమాన అవధాన సార్వభౌమ బిరుదు, కనకాభిషేకం అందుకున్నారు. ఇప్పటివరకు 12 పుస్తకాలు రచించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో 1957లో జన్మించిన పాలపర్తి స్వస్థలం అవనిగడ్డ. 'సాక్షి' దినపత్రికలో 'సందేశం' శీర్షికన సుమారు వంద వారాల పాటు మహాభారతంలోని అంశాలను వ్యక్తిత్వ వికాసానికి అనుసంధానిస్తూ వ్యాసాలు రాశారు. వాటిని 'మనస్సాక్షి మహాభారతం' పేరున పుస్తకంగా ప్రచురించారు. విజయవాడకు చెందిన తెలుగు పండితులు పాలపర్తికి ఈ అరుదైన అవకాశం దక్కింది.

- 1995లో ఏక దిన సంపూర్ణ సంస్కృతాంధ్ర శతావధానం చేసిన ఏకైక వ్యక్తి పాలపర్తి.
- 1999లో తెలుగు విశ్వవిద్యాలయం వారి నుంచి అవధాన సత్కారం అందుకున్నారు.
- 2015లో ఉగాది పురస్కారం అందుకున్నారు.
- 2002లో అధికార భాషా సంఘం సత్కారం అందుకున్నారు.
- పంచారామ, పంచభూతలింగ సుప్రభాతాలు, షిర్డీసాయి సహస్రనామ స్తోత్రం రచించారు.

ఆ అదృష్టం మరువలేను

కాశీ విశ్వనాథుని ఆలయంవారు 2003లో ప్రత్యేకంగా ఆహ్వానించి, విశ్వేశ్వరుడి మీద సుప్రభాతం రచించమన్నారు. మొత్తం 32 శ్లోకాలుగా మూడు నెలల్లో పూర్తిచేశాను. ఆ సుప్రభాత గ్రంథాన్ని కాశీక్షేత్రం గర్భాలయంలో స్వామివారి ముందు ఉంచి చదవడం నా జీవితంలో మరిచిపోలేను. అక్కడే కాశీకవి బిరుదు అందుకున్నాను. నేటికీ నిత్యం ఈ సుప్రభాతంతోనే కాశీ విశ్వేశ్వరుడికి సుప్రభాత సేవ చేస్తున్నారు. అన్ని బిరుదుల కంటే మించిన అదృష్టం.

– పాలపర్తి శ్యామలానంద ప్రసాద్

EDUCATION



■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI,TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-609544]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-364]

■ఒకేసం.లో ఎటువంటివిద్యార్హతలేకున్నా10th Inter(100%పాస్‌గ్యారెంటీశిక్షణ)&BA,BCom, BSc అడ్మిషన్స్‌లకై సంప్ర।। వేద ఎడ్యూకేషనల్, 4/2 బ్రాడీపేట, గుంటూరు✆8519999388 [G-609538]

■BSC (Agriculture)కి అడ్మిషన్లు జరుగుచున్నవి. అడ్మిషన్లు ఉన్న PRO / Consultants సంప్రదించండి : Sri Balaji AG BSC Nellore. Call : 81430 01008, 81430 02008. [N-3609]

■ఎయిర్‌లైన్ ఉద్యోగ శిక్షణ ఇవ్వబడును. వ: 18-23, అ: +2/ డిగ్రీ పాస్/ ఫె యిల్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు గుడ్ లుకింగ్ వారు DSNR, HYD సంప్ర: 7207209061. [H-693129]

COMPUTER EDUCATION

■వికలాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ. TA+ హాస్టల్+ఉద్యోగ కల్పన M.S.Office, DTP, Tally నేర్పబడును. Bright Computers. Cont: 94937 79333 [G-618218]

YOGA

■యోగ విద్య ద్వారా ఉద్యోగ అర్హత సంపాదించుటకు యోగ ఇన్‌స్ట్రక్టర్ కోర్సు (YIC)Vyasa బెంగుళూరు వారి ఆధ్వర్యంలో గుంటూరు నందు సర్టిఫికెట్ కోర్సు కలదు. 9848510752, 9390548025 [G-1894]

REALESTATE



■Buy/Sell open plots, appartment flats, Ind.Houses & Agriculture lands in and around Guntur & CRDA limits. We under take construction works & loans also. ✆8142228889, 8142221119 [G-618146]

■మంగళగిరి టౌన్, నులకపేట మునిసిపాలిటీ పరిధిలో 84 చ।।గ।। ఇల్లు మరియు 240 చ।।గ।। ప్లాటు అమ్మకానికి కలవు. ఫోన్: 9395317019, 7386353313. [H-618868]

TO-LET

■అయ్యప్పకన్సల్టెన్సీ: గుంటూరులోఇళ్ళు,షాపులు ఆఫీసులు, బ్యాచిలర్ రూమ్స్, హాస్టల్, అపార్ట్‌మెంట్స్ అద్దెకు ఇవ్వాలన్నా, కావాలన్నా & అమ్మాలన్నా,కోనలన్నా✆8885598679, 8074547520 [G-597263]


TOLET COMMERCIAL

■GNT అమరావతి రోడ్ మెయిన్ రోడ్ ID హాస్పిటల్ ఎదురు గ్రౌండ్‌ఫ్లోర్, 3000SFT హోటల్స్,రెస్టారెంట్లకుఅనుకూలమైనబిల్డింగ్ అద్దెకుకలదు✆9866684838,8099355549 [G-618227]

SERVICES



ASTROLOGY



■ముఖం చూచి జ్యోతిష్యంచెప్పబడును. ప్రేమ,పెళ్ళి, ఉద్యోగం,వ్యవసాయం ఎటువంటి సమస్యలకైన పరిష్కారం గ్యారెంటిగా చూపబడును. ఓంకారం కొండ దేవతలజ్యోతిష్యాలయం,గుంటూరు✆7330848744 [G-618127]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-609545]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6182]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0043]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609451]

LOST

■Lost Original Sale Deeds for Site in Guntur of Late Sivalenka Veeresalingam No.s SRO 2834/1948 & 2679 /1952 & his Death Certificate. If found Contact S.D.M.Rao 9866132374. [HA-45887]

HEALTH CARE

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మల బద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14111]

PEST CONTROL

■చెదపురుగుల నివారణ 12సం।।ల గ్యారెంటీ. సంప్రదించగలరు. సదరన్ పెస్ట్‌కంట్రోల్,పట్నంబజార్,గుంటూరు. ✆9848131213, 9182967422 [G-618143]

WANTED



■ఆలా హాస్పిటల్ అమరావతిరోడ్ గుంటూరు నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర।। 99488 64899 [G-618237]

■నాగార్జున యూనివర్సిటీ దగ్గరలో 8గం।।లు డ్యూటీ చేయుటకు Ex. సర్వీస్‌మెన్‌లు వెంటనే కావలెను. సంప్రదించగలరు.✆9392208208 [G-618145]

■గుంటూరుఅరండల్‌పేటలోని మాఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన లేడి కంప్యూటర్ఆపరేటర్ కావలెను. అర్హత:డిగ్రీ.గుంటూరులోకల్ వారు మాత్రమే✆9494232627 [G-618144]

■గుంటూరు నందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, లేడి ఫోటోడిజైనర్, ఆఫీస్‌బాయ్స్, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను✆8885598679,8074547520 [G-597264]

■ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు గుంటూరు,పేరేచర్లలో సెక్యురిటిగార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం.✆7386743664 [G-597262]

■తెనాలి, చౌడవరంలో పనిచేయుటకు స్త్రీ/పు సెక్యురిటీగార్డ్స్‌గా కావలెను.8గం.డ్యూటీ. వసతి+భోజనం,మంచిజీతం. శ్రీచంద్ర సెక్యురిటీ సర్వీస్, మారీస్‌పేటతెనాలి.9618485329,8978904279 [G-597261]

■తెనాలి సాయిదుర్గ ఎలక్ట్రీకల్ షాపు నందు పనిచేయుటకు అనుభవంకల్గిన లేడి కంప్యూటర్ ఆపరేటర్ మరియు చదువుతో సంబంధం లేని గుమాస్తా కావలెను✆9963396736 [G-597260]

■సత్తెనపల్లిలో పనిచేయుటకు సె।।సూపర్‌వైజర్స్ కావలెనుఅ:డిగ్రీ,12గం.డ్యూటీ/10వేలు.సె.గార్డ్స్ 7500/-నర్సరావుపేటలో సె।।గార్డ్స్‌కావలెను. అ: 10,ఇంటర్,12గం.డ్యూటీ/8వేలు✆9502087373 [G-618236]

■Wanted Marketing Executives Fresh/Exp to working banking projects.Q:Inter,Degree.S:10000+ incentives✆8686458351,9110798894 [G-618235]



■ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలుకలవు. Qul: Inter, Degree, PG.Sal:10K. ✆8885385960 [G-597301]

■ప్రముఖ ఎల్లెన్ డెయిరీ ప్రై.లిమిటెడ్ సంస్థకు పాలు మరియు పాల పదార్థములను విక్రయించుటకు ఏజంట్లు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. మరియు మార్కెటింగ్ చేయుటకు Sales Manager, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 8331881111, 7330777602 [G-826]

■Wanted Marketing Manager for Ltd company (Elevators) Qualification: Experienced / MBA Contact: ✆86392 87062 [G-365]

■Wanted Sales Executives (Experienced preferred) for well renowed company pioneer Mahindra Showroom ✆ 88855 46828 [G-825]

■తెనాలిలో పనిచేయుటకు సెక్యురిటీ గార్డులు కావలెను. జీతం : 9000/- (12గం।।లకు) అర్హత : 10th. సంప్రదించగలరు. ✆9133151118 [G-618128]

■తెనాలిలోని ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు పనిచేయుటకు మైక్రోబయాలజిస్ట్,ఆటోడ్రైవర్స్, డెలివరిబాయ్స్ కావలెను. తెనాలి వారికి ప్రాధాన్యత✆9642139617, 8463939099 [G-597252]

■ప్రముఖ స్పిన్నింగ్ మిల్ నందు పనిచేయుటకు 3-5సం।।ల అనుభవం కల్గిన అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గలవారు సంప్ర✆8790734569, Email : hr@sakkuspinningmills.com [G-609537]

■ప్రముఖ ఐరన్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్స్ స్త్రీ, లేడి క్యాషియర్స్, మార్కెటింగ్ యువకులు అర్జంటుగా కావలెను. నల్లపాడు రోడ్, గుంటూరు ✆8125452525 [G-597258]

■నూతనంగా ప్రారంభించబడిన రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, ఆఫీస్‌బాయ్, మార్కెటింగ్ సిబ్బంది కావలెను✆9912471119, 8247003105 [G-597255]

■హాస్పిటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, ల్యాబ్ టెక్నిషియన్, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు కావలెను. పీడియాట్రిక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్,కొత్తపేట,గుంటూరు✆9866149989 [G-618226]

■PROలు (బైక్Must),GNM, B.Sc నర్సులు ల్యాబ్‌టెక్నిషియన్స్(DMLT,BS MLTమాత్రమే) కావలెను.గాయత్రిహాస్పిటల్,ఓల్డ్‌క్లబ్‌రోడ్,కొత్తపేట,గుంటూరు✆0863-6642664,6640664 [G-609541]

■IV9 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు ప్రోగ్రామ్ ఎడిటర్స్,రిపోర్టర్,కెమెరామెన్,యాడ్‌ఎగ్జిక్యూటివ్స్ లేడి యాంకర్ కావలెను. (Opp) వాసవీ క్లాత్ మార్కెట్, మసీదు వెనుక, GNT✆7842042009 [G-618233]

■దాచేపల్లి, పిడుగురాళ్ళ, గురజాల, రాజుపాలెం, నర్సరావుపేట పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. సంప్ర।। 85000 85942, 943 [G-613636]

■సాల్మన్ స్కాన్ సెంటర్, బాపట్ల నందు పనిచేయుటకు టైపిస్టులు - 2 (M/F) కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించగలరు ✆8125394446 [G-618142]

■ప్రముఖ దంత వైద్యశాల గుంటూరు నందు పని చేయుటకు ఛైర్ అసిస్టెంట్స్ కావలెను. సంప్ర।। 0863-2226663 [G-68]

■NMR రిసార్ట్స్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర✆8977334757, 9640015088 [G-618234]

■MNC Companyలో ఉద్యోగ అవకాశాలు (M : 18-28) Spot Joining and 100% Guarantee అర్హత 10th నుండి PG వరకు. అనుభవం అవసరం లేదు. ఉచిత వసతి కలదు. ✆ 72078 29083 [B-0029]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరు, మంగళగిరి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ: 8గం, 12గం, భోజన వసతి కలదు. ✆ 99081 26674. [B-609396]

■ఆర్మీ, రైల్వే, నేవీ, ఎర్‌ఫోర్స్, CRPF, BSF, సివిల్ కానిస్టేబుల్,APSP, ITBPకై (స్త్రీ/పు)శిక్షణతో ఉద్యోగం పొందండి. అ:8-డిగ్రీ,ఫ్రీరూం, భో।।, జిమ్. వెంటనే ఫోన్ చేయండి. ఆర్మీ డిఫెన్స్, 9704112933. [W-618392]

■సాయి హర్షణ సెక్యూరిటీ నందు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. Ex- ఆర్మీ లకు మొదటి ప్రాధాన్యత. సంప్ర।। ✆ 94932 18899 [O-603193]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ రీజినల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 97018 34262 ✤ పిడుగురాళ్ల - 9010001840 ✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704 ✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9505507638 ✤ మంగళగిరి - 99122 20356

షూటింగ్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



ప్రియాంకను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఎం.రాజేశ్వరరావు

గుంటూరు రూరల్ : రీజనల్ స్థాయి షూటింగ్ పోటీల్లో కేంద్రీయ విద్యాలయం విద్యార్థిని డేగల ప్రియాంక ప్రథమ స్థానం సాధించిందని ప్రిన్సిపల్ ఎం.రాజేశ్వరరావు తెలిపారు. గత వారంలో సికింద్రాబాద్‌లో కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌లో ఈ పోటీలు జరిగాయని వివరించారు. తమ విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న ప్రియాంక 25వ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో తమ విద్యార్థి ప్రతిభను కనబరిచి ఆగస్టు 15న జరిగే ఆర్‌డీ పరేడ్ క్యాంపునకు ఎంపికైందన్నారు. జాతీయస్థాయిలో కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఆధ్వర్యంలో జరిగే పోటీలకు కూడా ఎంపికైందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటీ కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐని కఠినంగా శిక్షించాలి

రజియా సుల్తానా

బాపట్ల టౌన్ : ఎస్‌ఐ రంగనాథ్ గౌడ్‌ను కఠినంగా శిక్షించాలని రజియా సుల్తానా అన్నారు. పొన్నూరుకు చెందిన ఆమె 2009లో అక్కడ ఎస్‌ఐగా పనిచేసిన రంగనాథ్ గౌడ్ తనను ప్రేమ పేరుతో ఇబ్బందులకు గురిచేశారంటూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో మలుపులు తిరిగిన ఈ కేసు తాజాగా బాపట్ల కోర్టు పరిధిలోకి వచ్చింది. సోమవారం రజియా సుల్తానా నుంచి బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి ఈ కేసు విషయంలో వివరణ తీసుకున్నారు. కోర్టు నుంచి బయటకు వచ్చిన అనంతరం రజియా సుల్తానా విలేకరులతో మాట్లాడారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా ప్రేమ పేరుతో మోసగించిన రంగనాథ్ గౌడ్‌ను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కేసు నుంచి ఉపసంహరించుకుంటే రూ.లక్షలు ఇస్తామని చెప్పారని, అయినప్పటికీ తాను వాళ్లకు తలొంచలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇలాంటి పరిస్థితి మరే మహిళకు రాకూడదనే కోర్టుల చుట్టూ తిరుగుతున్నానన్నారు.

సార్.. మా సమస్యల్ని పరిష్కరించండి !

కొరిటిపాడు (గుంటూరు) : జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ''మీ కోసం'' ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదుదారులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు, ఇళ్ల మధ్య మద్యం చిచ్చు, రుణమాఫీ బాండ్లు, ఇళ్ల స్థలాల మంజూరు తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ కోన శశిధర్, జాయింట్ కలెక్టర్-2 ముంగా వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈవో ఎస్.వెంకట సుబ్బయ్య, జిల్లా రెవెన్యూ అధికారి కె.నాగ బాబు స్వీకరించారు. ఫోన్ ఇన్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 20 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారుల్ని కలెక్టర్ ఆదేశించారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ కోన శశిధర్, జాయింట్ కలెక్టర్-2 ముంగా వెంకటేశ్వరరావు తదితరులు

ఇళ్ల స్థలాలు తిరిగి ఇప్పించండి



మేము తాడికొండ గ్రామంలో అద్దెకు ఉంటున్నాం. 15 సంవత్సరాల క్రితం తాడికొండ అడ్డరోడ్డులో 350 మందికి రెండు సెంట్లు చొప్పున ప్రభుత్వం స్థలం కేటాయించి పట్టాలు మంజూరు చేసింది. ఆర్థిక స్థోమత సరిలేక ఇళ్లు నిర్మించుకోలేదు. ఇటీవల దరఖాస్తు చేసుకోగా స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అధికారులు చెప్పారు. ఇదేమని ప్రశ్నించగా.. ఆ భూమి సీఆర్‌డీఏ పరిధిలో ఉందంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల్ని తిరిగి ఇప్పించాలి.

– పఠాన్ బషీర్‌బీ, లక్ష్మమ్మ, షేక్ మహబూబ్‌బీ, సుభాన్‌బీ, షేక్ రిజ్వాని, మార్టిన్, తాడికొండ గ్రామం

సేవల్ని ప్రభుత్వమే నిర్వహించాలి



చంద్రన్న సంచార చికిత్స (104) ద్వారా 2008 నుంచి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా సేవలు అందిస్తున్నాం. గతంలో ఆర్థిక శాఖ జారీ చేసిన జీవో నంబర్ 3 ప్రకారం ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నారు. 2016 ఆగస్టు నుంచి ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ జీవో 151ను విడుదల చేసింది. కానీ ఇప్పటి వరకు చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులకు వేతనాలు పెంచలేదు. సేవల్ని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించి జీవో నంబర్ 151 ప్రకారం వేతనాలు చెల్లించాలి. డైలీ అలవెన్స్‌ను రూ.150లకు పెంచాలి. పీఎఫ్. ఈఎస్ఐలు సక్రమంగా అమలు చేయాలి. మహిళలకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు సౌకర్యం కల్పించాలి. కార్మిక చట్టాలు సక్రమంగా అమలు చేయాలి.

– ఎస్.రాధిక, డి.శ్రీలక్ష్మి, ఖాన్, ఎ.రజనీకాంత్, ఎం.అశోక్, కె.రవికుమార్, జి.సురేష్‌కుమార్, జలీల్, జిలానీ, చంద్రన్న సంచార చికిత్స(104) కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

వంతెన లేక అవస్థలు

వేమూరు మండలం, పెరవలి గ్రామంలో బ్రిడ్జి 2015లో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. అప్పటి నుంచి నిర్మాణం చేపట్టకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పలుమార్లు అధికారుల్ని కలసి వినతిపత్రాలు అందించగా జూలై ప్రారంభంలో పనుల్ని మొదలు పెట్టారు. ఇటీవల వర్షాలు కురుస్తున్న వర్షాలతో నత్తనడక నడుస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చూడాలి.

– ఆదినారాయణ, రవి

పింఛన్ ప్లీజ్ !



నాపేరు జీరంగి శ్రీనివాసరావు(46). గుంటూరు నగరంలోని అంకమ్మనగర్ మెయిన్ రోడ్డులో ఉంటున్నాం. పోలియో సోకి రెండు కాళ్లు చచ్చుబడి పోయాయి. కుటుంబ పోషణ కోసం టీ అమ్ముతున్నాను. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన లారీ ప్రమాదంలో కాళ్లకు, చేతులకు దెబ్బలు తగిలాయి. ఏ పనీ చేయలేక ఉన్నాను. కుటుంబం మొత్తం నాపైనే ఆధారపడి ఉంది. గత నాలుగు నెలలుగా వికలాంగుల పింఛన్ కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా కనికరించలేదు. ఉన్నతాధికారులు స్పందించి వికలాంగుల కోటాలో పింఛను మంజూరు చేయాలి.

– జీరంగి శ్రీనివాసరావు, గుంటూరు పట్టణం, అంకమ్మనగర్

జీతాలందక ఇబ్బంది పడుతున్నాం



జిల్లాలో ఈ-పంచాయితీలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పనిచేస్తున్నాం. 2014 జూలై నుండి 2015 మే నెల వరకు 10 నెలల 15 రోజులు క్వారీ డేటా మేనేజ్‌మెంట్ ద్వారా పని చేశాం. ఆ సంస్థ 8 నెలల 15 రోజులకు మాత్రమే వేతనాలు చెల్లించింది. ఇంకా రెండు నెలల జీతాలు నేటికీ చెల్లించలేదు. గ్రామ పంచాయతీలు చెల్లించాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశించినా పట్టించుకోవడం లేదు. జీతాలు అందక అవస్థలు పడుతున్నాం.

– జి.పార్వతి, కె.సావిత్రి, షేక్ అహ్మద్‌బీ, బి.వినోద్‌కుమార్, షేక్ రెహన, ఏపీ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేయాలి



జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో సన్న బియ్యం సరఫరాతో పాటు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి. సొంత భవనాలు నిర్మించి, ప్రతినెలా మెడికల్ చెకప్‌లు నిర్వహించాలి. హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టుల్ని తక్షణమే భర్తీ చేయాలి. అనుమతి లేని ప్రైవేటు హాస్టల్స్‌పై చర్యలు తీసుకోవాలి. మహిళా హాస్టళ్లకు ప్రహరీలు నిర్మించి, రక్షణ కల్పించాలి.

– చిన సాయిరామ్, లక్ష్మి, గోపి, ఆంజనేయులు, కోటిరెడ్డి, శివ, హుస్సేన్, గోవిందు, సత్యం, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఎబీవీపీ) నాయకులు

పండుటాకుల ఆవేదనలు.. కన్నీళ్లు

గుంటూరు ఈస్ట్ : రూరల్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఎస్పీ వెంకట అప్పలనాయుడు మొత్తం 55 ఫిర్యాదులు స్వీకరించారు. వృద్ధులు పెద్దసంఖ్యలో వచ్చారని తెలుసుకుని ఆయనే కిందకు దిగివచ్చి వినతులు అందుకున్నారు. ఒక్కొక్కరినీ పలకరించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. రేపల్లె మండలం చిన అరవపల్లికి చెందిన నాగిశెట్టి నాగేశ్వరరావు, సీతారావమ్మ దంపతులు, దాచేపల్లికి చెందిన ఉప్పు కోటేశ్వరరావు, పద్మ దంపతులు, రెంటచింతల మండలం పాల్వాయి గ్రామానికి చెందిన పులుసు పెద్దరెడ్డి , తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామానికి చెందిన మోదుగుల సీతారావమ్మ మరికొందరు వృద్ధులు వినతులు అందజేశారు. తమ పిల్లలు ఆస్తుల్ని లాక్కోవడమే కాక వేధింపులకు గురిచేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని ఎస్పీని అభ్యర్థించారు. పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు ఇచ్చారు.



కింద అంతస్తులో వేచిఉన్న వృద్ధులకు దగ్గరకు వచ్చి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

కొడుకు పట్టించుకోవడం లేదు

నాకు 85 ఏళ్లు. 2009 లో భర్త మృతి చెందాడు. పోలియో బాధితురాలైన కుమార్తె కూడా నాతోనే ఉంటోంది. ఇద్దరు కొడుకులకు చెరో 12 ఏకరాలు పంచి ఇచ్చాను. ఇద్దరికీ ఇళ్లు కూడా ఉన్నాయి. నన్ను, నా కుమార్తెను నా పెద్ద కుమారుడు నాగరాజు ఇంట్లో నుంచి గెంటేసి నేనుండే ఇంటిని ఆక్రమించాడు. నాపేరు మీద ఉన్న పొలంలోకి వెళ్లనివ్వడం లేదు. నా రెండవ కుమారుడు నా బాగోగులు చూస్తుంటే అతడ్ని కూడా బెదిరిస్తున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

– కుసంపూడి సరస్వతి (పిట్టలవానిపాలెం మండలం, అలకాపురం గ్రామం)

అర్బన్ గ్రీవెన్స్‌డేకు 60 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అర్బన్ ఎస్పీ విజయారావు

గుంటూరు ఈస్ట్ : జిల్లా పోలీసు కార్యాలయం లోని అర్బన్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. అర్బన్ ఎస్పీ విజయారావు 60 ఫిర్యాదులు స్వీకరించారు.

డీలర్ షిష్ ఇప్పిస్తానని మోసం

పెప్సీ కోలా కంపెనీలో పని చేస్తున్న అహ్మద్ జాకీర్ పొన్నూరు, మంగళగిరి ఏజెన్సీ ఇప్పిస్తానని నమ్మించాడు. నేను, నామిత్రులు శ్రీకాంత్ , జిలాని భాష, సుభానీలు కలిసి రూ. 30 లక్షలు చెల్లించాం. దీంతో పాటు నా వద్ద రూ. 10 లక్షలు వడ్డీకి కూడా తీసుకున్నాడు. ఇప్పుడు కనిపించకుండా తిరుగుతున్నాడు. ఇంకా పలువురి నుంచి రూ.3.5 కోట్ల దాకా మోసం చేశాడు. న్యాయం చేయాలి.

– షేక్ రియాజ్, లాలాపేట

బార్లు, రెస్టారెంట్లతో తీవ్ర అవస్థలు

పాత గుంటూరు : సంగడి గుంటలోని లాంచెస్టర్ రోడ్డులోని ఎం.ఎస్.ఆర్, కాసినో బార్, రెస్టారెంట్ల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వాటిని తొలగించాలని సంగడిగుంట ప్రజలు సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టరు, ఎక్సైజ్ డీసీకి వినతిపత్రం అందజేశారు. బార్ యాజమాన్యాలకు లైసెన్సులు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో బోడపాటి సామ్రాజ్యం, కంచర్ల అరుణ, మంగ,విజయ, రజియా, స్థానికులు ఉన్నారు.

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని' ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటె

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆధోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలిస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ట్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఒరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

What is the average speed of..



B. Ravipal Reddy
Director, SIGMA, Hyderabad.

BANK
POs, Clerks
Special
Quantitative Aptitude

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. Formulas
The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.
D = T × S
$T = \frac{D}{S}$; $S = \frac{D}{T}$
D- Distance; T- Time, S-Speed

2. Units
If Distance in km and Time in hours then Speed should be in: km/hr
If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec

3. Units conversion
1 km = 1000 m
1 hr = 3600 sec
To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$
To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$

4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $= \frac{2xy}{x+y}$

5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $= \frac{3xyz}{xy+yz+zx}$

6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$

7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then
A's Speed : B's Speed $= \sqrt{T_2} : \sqrt{T_1}$

8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.

9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.

10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?
1) 60 km/hr 2) 62 km/hr
3) 64 km/hr 4) Can't be determined
5) None of these

Sol: Speed $= \frac{816}{12}$ =68 km/ hr ***Ans: 5***

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 25 km/hr
3) 15 km/hr 4) 12.5 km/hr
5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $= \frac{75}{25} = 3$ hrs
Time taken to cover next 25 km of distance $= \frac{25}{5} = 5$ hrs
Time taken to cover last 50 km of its journey $= \frac{50}{25} = 2$ hrs
Average Speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$
$= \frac{75+25+50}{3+5+2}$
$= \frac{150}{10} = 15$ km/hr ***Ans: 3***

3. The speed of truck is $\frac{1}{3}$rd of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?
1) 85 km/hr 2) 82 km/hr
3) 81 km/hr 4) 87 km/hr
5) None of these

Sol: The speed of the train
$= \frac{1230}{5} = 246$ km/hr
The speed of the truck
$= \frac{1}{3} \times 246 = 82$ km / hr ***Ans: 2***

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?
1) 380 km 2) 440 km
3) 360 km 4) 460 km
5) None of these

Sol: The speed of the tractor
$= \frac{336}{21} = 16$ km/hr
The speed of the bus
$= \frac{5}{2} \times 16 = 40$km/hr
The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km ***Ans: 5***

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?
1) 3 hours 2) 6 hours
3) 12 hours 4) 5 hours
5) None of these

Sol: The time of first half of his journey $= \frac{12}{4} = 3$ hours
The time of second half of his journey $= \frac{12}{8} = 1\frac{1}{2}$ hours
The time for total journey
$= 3 + 1\frac{1}{2} = 4\frac{1}{2}$ hours ***Ans: 5***

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?
1) 5 : 4 2) 4 : 5
3) 13 : 5 4) 5 : 13
5) None of these

Sol: The required ratio
$= \frac{195}{3} : \frac{364}{7} = 65 : 52 = 5 : 4$ ***Ans: 1***

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?
1) 30 minutes 2) 1 hour
3) 1 hr 30 minutes
4) 2 hours
5) None of these

Sol: The time for total journey (without halting) $= \frac{522}{58}$ =9 hours
The time for total journey (with halting) = 11 hours
The tourist bus halted time
= 11 – 9 = 2 hours ***Ans: 4***

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?
1) 30 km/hr 2) 20 km/hr
3) 35 km/hr 4) 36 km/hr
5) None of these

Sol: The average speed of the car
$= \frac{3250}{65}$ =50 km/hr
The average speed of the bus
$= \frac{3}{5} \times 50$ =30 km/hr ***Ans: 1***

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?
1) 12 2) 14
3) 11 4) 13
5) None of these

Sol: The circumference of the circular path
$= 2\pi r = 2 \times \frac{22}{7} \times 14 = 88$ meters
Distance covered by
B = T× S = 4 × 9 = 36 meters
Remaining path to covered by A
= 88 – 36 = 52 meter
So, A covers the distance 52 meter in 4 minutes
A's speed $= \frac{52}{4} = 13$m/min. ***Ans: 4***

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 24 km/hr
3) 15 km/hr 4) 18 km/hr
5) None of these

Sol: Time for first 45 km $= \frac{45}{15} = 3$hrs
Time for next 50 km $= \frac{50}{25} = 2$ hrs
Time for last 25 km $= \frac{25}{10} = 2.5$hrs
The average speed:
$= \frac{\text{Total distance}}{\text{Total Time}}$
$\frac{45+50+25}{3+2+2.5} = \frac{120}{7.5} = 16$ km/hr ***Ans: 5***

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?
1) 24 min. 2) 27 min.
3) 23 min. 4) 29 min.
5) None of these

Sol: Speed = 69 km/hr
Time = 35 minutes $= \frac{35}{60}$ hours
Distance $= \frac{35}{60} \times 69$ km/hr
Second case Speed
= 69 + 36 = 105 km/hr
Second case time
$= \frac{35}{60} \times 69 \times \frac{1}{105} = \frac{23}{60} = 23$ minutes ***Ans: 3***

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?
1) 6 km 2) 12 km
3) 18 km 4) 24 km
5) None of these

Sol: His average speed
$= \frac{2 \times 15 \times 60}{15+60}$
$= \frac{1800}{75} = 24$ km/hr
Time = 30 minutes = ½ hr
Total distance (house to office and office to house)
= ½ × 24 = 12 km
The distance between house and office $= \frac{12}{2} =$ 6 km. ***Ans: 1***

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?
1) 3 km 2) 5 km
3) 4 km 4) 3 ½ km
5) None of these

Sol: 1st day:
Let Distance = x km
Speed = 3 km/hr
Time = $\frac{x}{3}$ hrs
2nd day:
Distance = x km
Speed = 4 km/hr
Time = $\frac{x}{4}$ hrs
The time difference in 2 days
= 9 + 6 = 15 minutes
$= \frac{15}{60}$ hrs = ¼ hrs
According to the question
$\frac{x}{3} - \frac{x}{4} = \frac{1}{4}$
$4x - 3x = 3$
$x = 3$ km ***Ans: 1***

గురువును దైవంగా భావిస్తే ఉన్నత శిఖరాలు

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ కె.విశ్వనాథ్



విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు, ప్రముఖులు

పాత గుంటూరు : గురుబ్రహ్మ, గురువిష్ణు అనే సూత్రాన్ని విద్యార్థులు ఆచరించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని కళాతపశ్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్.కె.విశ్వనాథ్ అన్నారు. సోమవారం హిందూ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గౌరీశంకర్ అధ్యక్షతన దర్శకుడు విశ్వనాథ్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ మన సంస్కృతి, వేదాలు ఏ ఒక్క మతానికి, కులానికి సంబంధించినవి కావని, అవి మన భారతజాతి మూలాలని తెలిపారు. ప్రతి విద్యార్థి గురువుల పట్ల గౌరవం, ప్రేమ, భక్తి కలిగి ఉండాలని చెబుతూ కళాశాలలో తాను చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు. సన్మానాలకు ధనం ఖర్చు చేయకుండా వృద్ధాశ్రమాలకు మిఠాయిలు పంపిణీ చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన ప్రాచీన కళలు, సంస్కృతి, ధర్మాన్ని కాపాడాలన్న తపన ఆయన ప్రతి సినిమాలోనూ కనిపించిందని తెలిపారు. హిందూ స్కూల్స్ కౌన్సిల్ చైర్మన్ గబ్బిట శివరామకృష్ణ మాట్లాడుతూ విశ్వనాథ్ సినిమాలు తెలుగు సినీ ప్రస్థానంలో మైలు రాళ్లుగా నిలిచాయన్నారు. అనంతరం కళాశాల పాలకమండలి సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు విశ్వనాథ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిల్ కార్యదర్శి జి.వై.ఎన్.బాబు, కళాశాల పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షుడు మాజేటి సోమశేఖర్, బుడంపాటి శ్రీనివాస్, మన్నవ రాధాకృష్ణమూర్తి, రంగరాజు, రామారావు, శ్రీనివాసమూర్తి, జాన్‌మోహన్ పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌తో పెనుమార్పులు



ప్రసంగిస్తున్న ఏపీ ప్రభుత్వ ఐఎఫ్‌సీ కమిషనర్ డాక్టర్ సుందర్ బాలకృష్ణ

ఏఎన్‌యూ : డిజిటలైజేషన్‌తో సమాజంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని ఏపీ ప్రభుత్వ ఐఎఫ్‌సీ కమిషనర్ డాక్టర్ బి.సుందర్ బాలకృష్ణ అన్నారు. యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ‘ గ్రీన్ బిజినెస్ డెవలప్‌మెంట్’ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సుందర్ బాలకృష్ణ మాట్లాడుతూ డిజిటలైజేషన్ వల్ల అధిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ, విద్య, వ్యాపారరంగంలో డిజిటలైజేషన్ వల్ల కార్యకలాపాలు సులభతరం కావటంతోపాటు ఉత్తమ ఫలితాలు పొందేందుకు అవకాశం కలిగిందన్నారు. విద్యారంగంలో ఈ లెర్నింగ్, వ్యాపార రంగంలో ఈ కామర్స్‌కు ఆదరణ ఉందన్నారు. ఫిన్ లాండ్ బయో అకాడమీ సీఈవో లీసా మాట్లాడుతూ జీవావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఫిన్‌లాండ్‌లో ప్రభుత్వం, పౌరులు చేపడుతున్న చర్యలను వివరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నూర్‌బాషా అబ్దుల్ ప్రసంగించారు. పీజీ బీఓఎస్ చైర్మన్ ఆచార్య వి.చంద్రశేఖరరావు, కామర్స్ విభాగ అధ్యాపకులు ఆచార్య జి.వి.చలం, డాక్టర్ ఆర్.శివరాంప్రసాద్, రష్యా బయో అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మాక్సిమ్ ట్రిస్కిన్ పాల్గొన్నారు.

ఆర్థిక శాస్త్ర విభాగాన్ని సందర్శించిన ఫిన్‌లాండ్ బృందం :

ఫిన్ లాండ్ బయో అకాడమీ సీఈవో డాక్టర్ లీసా బృందం సోమవారం యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని ఆర్థిక విభాగాన్ని సందర్శించింది. విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న విద్య, పరిశోధనాంశాలను ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.మధుబాబు బృందానికి వివరించారు. ఫిన్ లాండ్‌లో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ అంశాలను బృందం వివరించింది. త్వరలో ఏఎన్‌యూ ఆర్థిక శాస్త్ర విభాగంతో ఫిన్‌లాండ్ బయో అకాడమీ ఎంఓయూ (అవగాహనా ఒప్పందం) కుదుర్చుకునేందుకు ఆమె అసక్తి కనబరిచారు.

ఆర్టీసీలో చిల్లరకు చెక్

- ఏపీఎస్ ఆర్టీసీలో కనీస చార్జి రూ.5
- నేటి నుంచి అమల్లోకి..
- వివరాలు వెల్లడించిన విజయవాడ జోన్ ఈడీ ఎన్.వెంకటేశ్వరరావు



ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులు

స్టేజీలు కిలో మీటర్ల వారీగా ధరలు సిటీ సర్వీసుల్లో

స్టేజీ	కిలోమీటర్లు	ప్రస్తుతం ఉన్న ధర రూ.	నిర్ణయించిన ధర రూ.
1	2	7.00	5.00
2	4	8.00	08.00
3	6	9.00	10.00
4	8	10.00	10.00
5	10	11.00	10.00
6	12	12.00	15.00
7	14	14.00	15.00
8	16	15.00	15.00
9	18	16.00	15.00
10	20	17.00	20.00

బస్‌స్టేషన్ (విజయవాడ) :

ఆర్టీసీలో చిల్లర సమస్యకు అధికారులు చెక్ పెట్టారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం చార్జీల్లో మార్పులు చేశారు. కనీస బస్సు చార్జీని రూ.5 నిర్ణయించారు. మంగళవారం నుంచే ఈ విధానం అమలు చేయనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఆర్టీసీ విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో సోమవారం విలేకరులకు వెల్లడించారు. ఆర్టీసీ ఎండీ మాలకొండయ్య ఇటీవల ముంబాయి, పూనే వంటి నగరాల్లోని బస్సు సర్వీసుల్లో టికెట్లను పరిశీలించారని తెలిపారు. ధరల్లో చిల్లర సమస్య తలెత్తకుండా స్టేజీలు, కిలోమీటర్లను పరిశీలన చేస్తూ ధరల నియంత్రణ చేశారని చెప్పారు. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని పదిరోజుల కిందట ప్రభుత్వం ముందుంచామన్నారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరుల్లో ఈ విధానం అమలవుతుందని చెప్పారు. బస్సుల్లో ఇటీవల చిల్లర సమస్య ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని సిటీ అర్డనరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఈ విధానం ప్రవేశపెట్టినట్లు వివరించారు. అయితే రూ.8 టికెట్‌ను మాత్రం మార్పు చేయలేదన్నారు. విలేకరుల సమావేశంలో రీజనల్ మేనేజర్ పి.వి.రామారావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (సిటీ) కె. శ్రీరాములు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(రూరల్) ఎ.జాన్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చార్జీలు :

చిన్నారులకు సిటీ ఆర్డనరీ సర్వీసుల్లో తొలి ఐదు స్టేజీల్లో (10 కిలో మీటర్ల వరకు)రూ.5. తర్వాత నుంచి పది స్టేజీల్లో (12 నుంచి 18 కి.మి.వరకు) రూ.8 వసూల్ చేస్తారు. అలాగే మెట్రోలో తొలి రెండు స్టేజీల్లో రూ.5. తర్వాత నుంచి 11 స్టేజీలకు 22 కిలో మీటర్లకు రూ.10గా నిర్ణయించారు.

రాజధానిలో బస్సులు ఇలా..

విజయవాడ నగరంలో సుమారు 117 రూట్లు ఉన్నాయి. 431 సిటీ బస్సులు నడుస్తున్నాయి. 5, 437 ట్రిప్పులు, 1, 32, 755 కిలో మీటర్లు ప్రయాణం చేస్తున్నాయి. రోజుకు 2, 16, 133 మంది ప్రయాణిస్తున్నారు. గుంటూరు సిటీలో 11 రూట్లు ఉన్నాయి. సిటీ బస్సులు 39. ట్రిప్పులు 490. రోజుకు 10,875 కిలోమీటర్లు ప్రయాణిస్తాయి. వీటిలో రోజుకు 9, 121 మంది ప్రయాణిస్తున్నారు.

వృద్ధులకు మినహాయింపులేదు :

సాధారణంగా వృద్ధులకు ఆర్టీసీ ప్రయాణంలో 25 శాతం రాయితీ వస్తోంది. ఈ మేరకు వారు ఆధార్ కార్డు చూపి ఆ రాయితీ పొందే అవకాశం ఉంది. ఈ విధానంలో చిల్లర సమస్యతో అటు ఇటుగా 25 శాతం రాయితీ లభిస్తోంది. రూ.10 టికెట్ అయితే రూ. 8 మాత్రమే తీసుకుంటారు. అయితే ఆర్టీసీ నూతనంగా ప్రవేశపెట్టిన కనీస చార్జీ రూ.5లో ఈ రాయితీని మినహాయించారు. దీంతో ఎవరైనా కనీస చార్జీ రూ. 5 తీసుకోవాల్సిందే.

ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ పోటీలు ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్ : చెస్ మేధోశక్తిని పెంచుతుందని రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్రీహరి అన్నారు. జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక చంద్రమౌళి నగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ చాంపియన్ షిప్ ప్రారంభమైంది. అధ్యక్షత వహించిన బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఏవో వెంకటాచారి అంతర్జాతీయ చెస్ మాస్టర్ కృష్ణ తేజతో కలిసి తొలి ఎత్తు వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ఈ పోటీలు బుధవారం వరకు జరుగుతాయని తెలిపారు. చెస్‌లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. రాష్ట్ర స్థాయి చెస్ పోటీల విజేతలు ఈ నెల 13 నుంచి 23 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ చెస్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. ఏపీ చెస్ అసోసియేషన్ ట్రెజరర్, జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్.రవీంద్రరాజు మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థల సౌజన్యంతో క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. టోర్నమెంట్‌కు న్యాయనిర్ణేతగా జి.వి.కుమార్ వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో భాష్యం గుంటూరు అర్బన్ జెడ్‌ఈవో శివ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చెస్ పోటీలు ప్రారంభిస్తున్న అంతర్జాతీయ చెస్ మాస్టర్ కృష్ణ తేజ, శ్రీహరి, వెంకటచారి, శివ



చెస్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

తొలి రోజు ఫలితాలు

ఎన్.కృష్ణ తేజ, ఇంటర్నేషనల్ మాస్టర్ (వెస్ట్ గోదావరి), ప్రణవానంద (విశాఖ), జె.మల్లేశ్వరరావు (విజయవాడ), వెంకటకృష్ణ కార్తిక్.కె (విజయవాడ), వై.గ్రహేష్ (ఈస్ట్ గోదావరి), డి.లక్ష్మణరావు (వెస్ట్ గోదావరి), టి.గౌతమ్ (గుంటూరు), కె.ఎస్.గోపాల్ (ఆంధ్రా బ్యాంక్, గుంటూరు), డి.అష్రఫ్ సుభాని (వైఎస్సార్ కడప) క్రీడాకారులు స్విస్‌లీగ్ పద్ధతిలో ఎనిమిది రౌండ్లకు గాను మొదటి రౌండులో ముందంజలో ఉన్నారు.

యూనివర్సిటీ అభివృద్ధిలో ఉద్యోగులు కీలకం

ఏఎన్‌యూ వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ : యూనివర్సిటీ అభివృద్ధిలో ఉద్యోగుల సేవలు కీలకమని వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ అన్నారు. యూనివర్సిటీ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం డిప్యూటీ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన డి.సత్యనారాయణ, దూరవిద్య పరీక్షల కాన్ఫిడెన్షియల్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఒ.నాగేశ్వరరావుకు సోమవారం వికాస(యూనివర్సిటీ అధ్యాపకేతర సిబ్బంది సంఘం) ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ ఉద్యోగులు యూనివర్సిటీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలన్నారు. అప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని ఆయన వివరించారు. మాజీ వీసీ ఆచార్య కె.వియ్యన్నారావు, వికాస అధ్యక్ష, కార్యదర్శులు బి.పుల్లారావు, ఎన్.నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. పలువురు ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



దారి చూపండి..!



నాన్నా చెప్పవా?

రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్‌సిఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.


జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.





పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు




చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాపిచెందింది.




ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.



చుక్కలు కలపండి - రంగులు వేయండి





భూముల లెక్కలు తేల్చని సీఆర్డీఏ

- తుళ్లూరులో అలంకారప్రాయంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- ఇప్పటివరకూ భూముల మార్కెట్ విలువ ప్రకటించని వైనం
- సాగని ప్లాట్ల రిజిస్ట్రేషన్లు, రైతుల ఆందోళన



తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

తుళ్లూరు:

రాజధాని అభివృద్ధికి భూములు ఇచ్చిన రైతులు వారి భూములను సీఆర్డీఏ పరిధిలో రిజిస్టర్ చేయడానికి, అలాగే రైతులకు ఇచ్చిన ప్లాట్లు రిజిస్టర్ చేయడానికి గాను ప్రభుత్వం ఆర్భాటంగా తుళ్లూరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. మరికొన్ని గ్రామాల్లోనూ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 3న ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి చేతుల మీదుగా తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ ప్రారంభమైంది. కార్యాలయం ప్రారంభించి ఆరునెలలు గడుస్తున్నా నిష్క్రియాపర్వంలోనే ఉన్నట్లు రైతులు పెదవి విరుస్తున్నారు. తీసుకున్న ప్లాట్లకు ఎప్పుడు కొలతలు వేస్తారో తెలియదని, ఎప్పుడు రిజిస్ట్రేషన్ పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో నామమాత్రంగా కొలతలు వేశారని, తర్వాత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదంటున్నారు.

మాటలొకటి.. చేతలొకటి..

రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరగకుండా కొత్త సాఫ్ట్‌వేర్ రూపొందించనట్లు సీఆర్డీఏ అధికారులు గతంలో ఊదరగొట్టారు. రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా రిజిస్ట్రేషన్లు ఉంటాయని ప్రగల్భాలు పలికారు. ఇదే విషయాన్ని కార్యాలయం ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి గంటాపథంగా చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అవేమీ అమలు కావడం లేదు. వెబ్ ల్యాండ్, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ పేమెంట్, ఎనీవేర్ రిజిస్ట్రేషన్ వంటి సౌకర్యాలన్నీ అందుబాటులోకి రాలేదు.

భూముల మార్కెట్ విలువ ప్రకటన ఎప్పుడు..?

రాజధాని రైతులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయలేదని వాపోతున్నారు. భూముల మార్కెట్ విలువను ఇంతవరకూ ఎందుకు నిర్ధారించలేదని ప్రశ్నిస్తున్నారు. రాజధాని ప్రకటనకు ముందు జరిగిన రిజిస్ట్రేషన్ల ప్రకారం 70 నుంచి 80 శాతం తక్కువ విలువ కడతారని స్థానికంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సీఆర్డీఏ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో రూ. కోటిన్నర ఉన్న భూరిజిస్ట్రేషన్ విలువను స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఉన్నందున కేవలం రూ.10 లక్షలలోపు చూపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని అయిన నేపథ్యంలో భూముల విలువ పెంచి రిజిస్టర్ చేస్తే తమకు మేలు జరుగుతుందని చెబుతున్నారు.

బీఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటీకరణ కానివ్వం



ఉయ్యూరు: బీఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటీకరణ కానివ్వకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కే మధు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య ప్రార్థన మందిరంలో సోమవారం నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం యూనియన్ నాయకుడు కేవైకే రెడ్డి పదవీ విరమణ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సంఘటితంగా పోరాడి బీఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్కిల్ సెక్రటరీ అశోక్‌బాబు, సహాయ కార్యదర్శి రమేష్‌బాబు, కార్యవర్గ సభ్యులు వల్లయ్య, రవికుమార్, నర్సింహ మూర్తి, వైవీ రావు, మస్తాన్, అలీ పాల్గొని ప్రసంగించారు. కేవైకే రెడ్డిని వైఎస్సార్ సీపీ ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడు జంపాన కొండలరావు, శ్రీనివాస విద్యాసంస్థల అధినేత డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు, రోటరీ ఉపాధ్యక్షుడు చొప్పరపు కొండలు ఘనంగా సన్మానించారు.

చుండూరులో విషాద ఛాయలు

- అశ్రునయనాల మధ్య వీరజవాను నాగరాజు అంత్యక్రియలు
- సైనిక లాంఛనాలు లేకుండానే పూర్తి
- జవాన్ మృతిపై కుటుంబ సభ్యుల అనుమానాలు



చుండూరు (అమృతలూరు): దేశ సరిహద్దు రక్షణలో నేలకొరిగిన తెలుగు బిడ్డ, వీరసైనికుడు మోదుకూరి నాగరాజు (29) అంత్యక్రియలు వేమూరు నియోజకవర్గంలోని స్వగ్రామం చుండూరు మండల కేంద్రంలో సోమవారం జరిగాయి. నాగరాజు రాజస్థాన్ దగ్గర్లోని అల్వార్ వద్ద సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ శనివారం ఉదయం 9.20 గంటలకు కన్నుమూసిన విషయం తెలిసిందే. భౌతికకాయాన్ని ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో సైనికోద్యోగులు, మృతుని సోదరుడు జవాను అయిన కృష్ణా వెంట బెట్టుకొని స్వగ్రామం తీసుకువచ్చారు. జవాన్ మృతితో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. నిండు గర్భిణి అయిన భార్య సీతామహాలక్ష్మిని ఆమె పుట్టినిల్లు అమరావతి మండలం మండేపూడి గ్రామం నుంచి చుండూరుకు సోమవారం ఉదయం తీసుకువచ్చారు. భర్త హఠాన్మరణాన్ని చూసి ఒక్కసారిగా గుండెలవిసేలా రోదించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చుండూరు పీహెచ్‌సీ వైద్యుడు ఎం.ఏసుబాబు అక్కడే ఉండి ఆమెకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం తెనాలి అంబులెన్స్‌లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి కుమారుడు శివకుమార్ తండ్రి చితికి నిప్పంటించాడు. భార్య సీతామహాలక్ష్మికి నెలలు నిండిన నేపథ్యంలో ఆమెకు ఆపరేషన్ చేసి ప్రసవం చేయనున్నారు.

కుటుంబ సభ్యుల అనుమానాలు..

మృతిపై వాస్తవ పరిస్థితుల మీద కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సైనికోద్యోగులు అందించిన పోస్టుమార్టం రిపోర్టులో అన్‌నౌన్ కాజ్ అని ఉండడం, ఎక్కడ ఏమి జరిగిందనేది డీఎస్పీ రమణమూర్తి సైనికోద్యోగులను అడిగినా చెప్పకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

అమర జవాన్‌కు అశ్రునివాళి

- జవాన్ వీరబాబు భౌతికకాయాన్ని చూసి కన్నీటి పర్యంతమైన గ్రామస్తులు
- ఉయ్యూరులో శ్రద్ధాంజలి ఘటించిన సైనికులు


వీరబాబు భౌతికకాయానికి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

ఉయ్యూరు: ప్రమాదవశాత్తు లోయలో పడి మృతి చెందిన జవాన్‌కు సోమవారం గఉయ్యూరు గ్రామస్తులు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. కాపుల రామాలయం ప్రాంతంలో నివాసం ఉంటున్న వడ్డిపల్లి సూర్యనారాయణ, గౌరమ్మ రెండో కుమారుడు వీరబాబు (27) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) జవానుగా శ్రీనగర్‌లోని దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్నాడు. ఈ నెల 16న శ్రీనగర్ ప్రాంతంలో తోటి జవాన్లు 16 మందితో కలిసి కొండచరియలు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు సైనికులంతా లోయలో పడ్డారు. ఘటనలో వీరబాబు తలకు బలమైన గాయమై అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. ఆర్మీ అధికారులందరూ క్షతగాత్రులందరినీ ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు అందిస్తుండగా ఈ నెల 29న కశ్మీర్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. జవాన్ భౌతికకాయాన్ని విమానంలో హైదరాబాద్‌కు తరలించగా అక్కడి నుంచి ఎన్డీఆర్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్రత్యేక వాహనంలో భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు.

సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు..

జవాన్ భౌతికకాయాన్ని చూసి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ జె.ఎస్.కుమార్, సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.కృష్ణ, ఉయ్యూరు సీఐ జీవీవీ సత్యనారాయణ, ఎస్ఐ రాంబాబు వీరబాబు భౌతికకాయంపై త్రివర్ణ పతాకం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఇంటి వద్ద నుంచి ఊరేగింపు నిర్వహించి హిందూ శ్మశాన వాటికలో గౌరవ వందనం చేసి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఉయ్యూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ కూనపరెడ్డి వాసు, కౌన్సిలర్ ఖుద్దూస్, కూనరెడ్డి ఓంకార్, తుంగల ఉమలు వీరబాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వాహనం నిలిపితే జేబులకు చిల్లు..!

విజయవాడ రైల్వేస్టేషన్‌లో పెంచిన పార్కింగ్ రుసుము

రైల్వేస్టేషన్: రైల్వేస్టేషన్ పరిధిలోని పార్కింగ్ స్టాండు ఫీజులు భారీగా పెంచేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కీలక జంక్షన్ అయిన విజయవాడ మీదుగా నిత్యం 350కు పైగా ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ నుంచి రోజుకు అన్‌సీజన్‌లో లక్షన్నర, సీజన్‌లో లక్షన్నరకు పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. విజయవాడ నుంచి రాజమండ్రి, విశాఖ, చెన్నైలకు వ్యాపార నిమిత్తం వెళ్లి సాయంత్రానికి విజయవాడకు చేరుకొనే వ్యాపారుల సంఖ్య వందల్లో ఉంది. వీళ్లంతా తమ వాహనాలను రైల్వేస్టేషన్‌లోని పార్కింగ్‌స్టాండ్ నిలుపుతుంటారు. గత మూడు రోజుల వరకు 6 గంటలకు రూ. 10 మాత్రమే పార్కింగ్ ఫీజు ఉండేది జీఎస్టీ ప్రభావం పడిందనే సాకుతో 3 గంటలకు రూ.12 వసూలు చేస్తున్నారు. గతంలో రోజుకు 24 పార్కింగ్ ఫీజు ఉండగా ప్రస్తుతం రోజుకు రూ.96 వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ద్విచక్రవాహనానికి కూడా గంటకు రూ.12 వసూలు చేస్తుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గతంలో ఈ ధర గంటకు రూ.10 గా ఉండేది. అదే విధంగా రోజుకు రూ.268 ప్రస్తుతం ఉంది. గత నెల 13నే పాత కాంట్రాక్టులు ముగిశాయని, ప్రస్తుతం కొత్త ధరలు ప్రకారం వసూలు చేస్తున్నామని సిబ్బంది తెలిపారు.

రంజీ ప్లేయర్ విజయ్‌కుమార్‌కు సన్మానం

విజయవాడ స్పోర్ట్స్: రంజీల్లో 200 వికెట్లు పూర్తి చేసుకున్న ఆంధ్ర ఫాస్ట్ బౌలర్ పి.విజయ్‌కుమార్‌ను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) సన్మానించింది. డీవీ మనర్ హోటల్‌లో ఆదివారం జరిగిన ఏసీఏ వార్షిక సర్వసభ్య సమావేశంలో సత్కరించింది. సన్మానంతో పాట రూ.50 వేల నగదు ప్రోత్సాహకం అందజేసింది. నగదు చెక్కును ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్ అందజేశారు. ఇంతకు ముందు కేఎస్ షాబుద్దీన్ 200 వికెట్లు తీసుకోగా, వైఎస్సార్ జిల్లా కడపకు చెందిన విజయ్‌కుమార్ రెండోవాడు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ తండ్రి పి.డేవిడ్, ఏసీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

3 నుంచి డాక్టర్ గంగరాజు అండర్–23 క్రికెట్ టోర్నీ

ఈనెల 3 నుంచి 13వ తేదీ వరకు మూలపాడు క్రికెట్ గ్రౌండ్స్‌లో క్వార్టాంగ్యులర్ అండర్–23 క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ టోర్నీలో ముంబాయి, మధ్యప్రదేశ్, ఏసీఏ బ్లూ, ఏసీఏ గ్రీన్ జట్ల మధ్య రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.

పోలీసుల అదుపులో సినీ డైరెక్టర్?

గుంటూరు ఈస్ట్: సినీ డైరెక్టర్‌నని ప్రచారం చేసుకుంటూ కొందరు మహిళలతో కలిసి నగరంలోని ఓ లాడ్జిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బృందాన్ని సోమవారం కొత్తపేట పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. కొత్తపేట ఎస్‌హెచ్‌ఓ శ్రీకాంత్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన డి.మూర్తి అనే వ్యక్తి తాను శివంగి, బ్లేడ్‌బ్యాచ్ చిత్రాలకు డైరెక్టర్‌నని చెప్పి కొత్త సినిమాకు నటీనటులు కావాలంటూ కొన్ని వారాల క్రితం పేపర్‌లో ప్రకటన ఇచ్చాడు. జులై 23న గుంటూరులోని కొత్తపేటలోని ఓ లాడ్జిలో నటీనటులకు ఇంటర్వ్యూలు నిర్వహించాడు. పెద్ద సంఖ్యలో యువతీ యువకులు హాజరయ్యారు. డి.మూర్తి తిరిగి జులై 30వ తేదీ ఇంటర్వ్యూలు కొనసాగించాడు. పెద్ద సంఖ్యలో యువత లాడ్జికి వచ్చారని కొత్తపేట పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు లాడ్జికి వెళ్లి మూర్తిని విచారించారు. పొంతలేని సమాధానం చెబుతుండటంతో అనుమానం వచ్చిన పోలీసులు స్టేషన్‌కు తరలించి విచారించారు. విచారణలో భాగంగా ఎస్‌హెచ్‌ఓ ఓ బృందాన్ని విజయవాడకు పంపారు. విచారణ పూర్తయితే మూర్తి చేస్తున్న కార్యక్రమాలు నిజమో కాదో తేలనుందని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

నాగమణికి కోడె సీతాదేవి పురస్కారం



గుడ్లవల్లేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కోడె సీతాదేవి రాష్ట్ర స్థాయి పురస్కారం గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న జి.నాగమణి అనే విద్యార్థినిని వరించింది. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు ఈ మేరకు వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో పాలిటెక్నిక్ డిప్లొమాలో ఆమె విశేష ప్రతిభ కనబరిచిందని అన్నారు. మూడు సంవత్సరాల డిప్లొమాలో అత్యధిక మార్కులు సాధించినందున 'కోడె సీతాదేవి స్టేట్ అవార్డు ఫర్ ఉమెన్' పేరిట పురస్కారం ఇస్తున్నట్లు చెప్పారు.

వాలుగా దున్నుకుంటే మేలు

పిట్టలవానిపాలెం :

వాలుగా ఉండే భూముల్లో నేల కోత ఎక్కువగా ఉంటుంది.భూసారం కూడా తక్కువగా ఉంటుంది.నీటి నిల్వ శక్తి తగ్గిపోవడంతో బెట్ట పరిస్థితులు త్వరగా ఏర్పడతాయి. దీని వలన పంట దిగుబడులు కూడా తగ్గే అవకాశం ఉంది.వాలు ఎక్కువగా ఉండే నేలల్లో వాలుకు అడ్డంగా సేద్యం చేపట్టుకోవాలి. పంట సాగు చేసిన 3, 4 వారాల తరువాత పెద్ద నాగలితో ప్రతి 3.5 మీటర్లకు వర్షపునీరు సంరక్షణ కోసం గొడ్డుచాలు (తల్లి సాలు)దున్నుకోవాలి. వాలు తీవ్రత మరీ ఎక్కువగా ఉంటే గట్లను నిర్మించుకోవాలి.ఈ గట్టు వర్షపు నీటి ప్రవాహ వేగాన్ని ఆపి నేలలో నీటి నిల్వాలను పెంచేందుకు ఉపయోగపడుతుంది. వీటిని ఏర్పాటు చేసుకునేటప్పుడు ప్రతి మీటరు నిలువుకు గట్టు ఏర్పాటు చేసుకోవాలి.

- ఖరీఫ్‌కు పొలాలను సిద్ధం చేసుకోవాలి
- పచ్చిరొట్ట పైర్ల సాగు మంచిది



దుక్కి చేస్తున్న దృశ్యం

లోతు తక్కువగా ఉంటే...

ఈ నేలల్లో సాగు చేసిన పంటలకు సంబంధించి మొక్కల వేర్లు పెరుగుదల తగ్గి నీరు, భూసారం పరిమితంగా ఉండడంతో పంట దిగుబడులు తగ్గిపోతాయి.ఈ సమస్యలను అధిగమించేందుకు వాలుకు అడ్డంగా బోదెలు, కాలువలు నిర్మించుకోవాలి.ఒక మీటరు దూరంలో కనీసం మూడేళ్లకొకసారి లోతుగా దున్నుకోవాలి.పశువుల ఎరువు, ఇతర సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలి.

మాగాణి భూముల్లో...

వరి కోత అనంతరం అందులో ఆరుతడి పంటలు వేయడానికి భూమిని దున్నగానే మట్టి పెళ్లలు పెద్దవిగా లేస్తాయి.అందువలన వేసిన పైరు సరిగ్గా మొలకెత్తదు.

నీటి నిల్వల సామర్థ్యం లేని భూముల్లో...

ఇలాంటి భూముల్లో ఇసుక శాతం అధికంగా ఉంటుంది. బంకమన్ను 20 శాతం కన్నా తక్కువగా ఉంటుంది. దీని కోసం ఎకరానికి 40టన్నుల చౌడు స్వభావం లేని చెరువు మట్టిని వేసవిలో వర్షాలకు ముందుగానే తోలించుకోవాలి. చెరువు మట్టి పొలంలో కలవడం వలన బంకమన్ను శాతం పెరిగి నీటిని, పోషకపదార్థాలు నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది.

మొక్కల సాంద్రత తక్కువగా ఉంటుం ది. దీని నివారణకు భూముల్లో మొదట మామూలు నాగళ్లు వేసుకుని దున్నిన తర్వాత రోటోవేటర్ లేదా పళ్ల దంతితో తేలికగా దున్నితే పెద్ద పెళ్లలు పగిలి ఆరుతడి పంటలకు అనువుగా ఉంటుంది.

సున్నపు నేలల్లో అయితే...

వీటిని గుర్తించడానికి 1:4 నిష్పత్తిలో హైడ్రోక్లోరిన్ ఆమ్లం, నీరు కలిపి ఒక చుక్క మిశ్రమాన్ని మట్టిపై వేసినప్పుడు బుసబుసలాడే నురగ వచ్చినట్‌లైతే దానిలో సున్నం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించవచ్చు. ఈ నేలల్లో భాస్వరం ఎరువు వినియోగ సామర్థ్యం తక్కువగా ఉండడమే కాకుండా సూక్ష్మ పోషక పదార్థాలైన జింకు, ఇనుము, మాంగనీసు, రాగి లోపాలు ఉంటాయి. ఎకరానికి నాలుగు టన్నుల పశువుల ఎరువు వేసి పంటనష్టాన్ని తగ్గించవచ్చు.

పచ్చిరొట్ట పైర్లను పెంచాలి



పచ్చి రొట్ట పైర్లను పెంచుకుని పూత దశలో భూమిలో కలియ దున్నడం వలన నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరిగి పంటలు ఏపుగా పెరగడంతో పాటు దిగుబడులు కూడా అధికంగా సాధించవచ్చు. ప్రభుత్వం రాయితీపై అందించిన పచ్చిరొట్ట విత్తనాలను ఇప్పటికే చాలా మంది రైతులు తీసుకెళ్లారు. – వి.లోకేశ్వరి, ఏవో

జనుము, జీలుగలను పచ్చిరొట్ట పైర్లుగా పెంచి నేలలో కలియదున్ని మురిగిపోయేలా చూస్తే సమస్య తగ్గుముఖం పడుతుంది.

పశువులకూ 'జియో'!

పిడుగురాళ్ల టౌన్ : ప్రజల మాదిరే పశువులకు కూడా త్వరలో ఓ పర్మినెంట్ సంఖ్యను ప్రభుత్వం కేటాయించనుంది. తద్వారా పశు సంరక్షణ, వైద్య సేవలు, గణాంకాలకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నారు. ఆ దిశగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

- ప్రతి జీవానికి ఓ నంబర్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు
- రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా త్వరలో అమలుకు ప్రణాళికలు
- తమకు భారంగా మారుతుందని పశు వైద్యాధికారుల ఆవేదన

జియో ట్యాగింగ్..

పశువులకు ఒక ప్రత్యేక యూనిట్ నంబరు ఇవ్వాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. ఇదే విషయాన్ని ఇటీవల ఆ శాఖాధికారుల సమావేశంలో మంత్రి, ఉన్నతాధికారులు సూచించారు. ప్రతి ఇంట్లోని, రైతులు పోషిస్తున్న గేదెలు, ఆవులు తదితర పశువులకు జియో ట్యాగింగ్ కింద ఓ నంబరు ఇవ్వాలని భావిస్తున్నారు. ఆ నంబరును పశువులతోపాటు రైతు ఫొటోతో కలిపి ఆన్‌లైన్ చేస్తారు. ఆ తర్వాత దానికి




సంబంధించిన వివరాలన్నీ నమోదు చేస్తారు. గేదెకు ఎప్పుడు ఎద సూది వేసింది, జబ్బు చేసినప్పుడు అందించిన వైద్య సేవలు తదితర వివరాలు నమోదవుతాయి. ఆ తర్వాత ఏ గేదెకు ఏ దూడ జన్మించిందో కూడా పక్కాగా కంప్యూటరీకరిస్తారు. భవిష్యత్‌లో ఆ పశువు పూర్తి వివరాలు వైద్యులకు అందుబాటులో ఉంటాయి. తద్వారా వాటికి వైద్య సేవలు అందిస్తారు. అలాగే, పశువులు తప్పిపోయినా, ఎవరైనా దొంగిలించుకుపోయినా, అమ్మేందుకు ప్రయత్నించినా జియో ట్యాగ్ నంబర్ ద్వారా దాన్ని సులభంగా గుర్తించవచ్చు.

పశువు చెవులకు ట్యాగ్...

పశువుల చెవులకు ఆ యూనిట్ నంబర్‌తో కూడిన ట్యాగ్‌ను పిన్ చేస్తారు. ఈ తరహా విధానం గుజరాత్ రాష్ట్రంలో మాత్రమే ఉందని చెబుతున్నారు. ఇక్కడ కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, ఇది ఎంతవరకు ఆచరణ సాధ్యమోనని పశు వైద్యాధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అరకొర సిబ్బందితో ఈ పనులు పూర్తిస్థాయిలో చేయడం సాధ్యమా అని ప్రశిస్తున్నారు. ఒక్క పిడుగురాళ్ల మండలంలోనే సుమారు 16వేల గేదెలు, 3వేల ఆవులు ఉన్నట్లు అంచనా. వీటన్నింటికి ట్యాగ్‌లు వేయాలంటే అదనపు సిబ్బంది అవసరం. అలాగే, ప్రతి పశు వైద్యశాలకు కంప్యూటర్, ఒక ఆపరేటర్‌ను కూడా నియమించాలి. ఇప్పటికే అరకొర సిబ్బందితో సతమతమవుతుండగా ఈ అదనపు భారం ఏమిటని ఆ శాఖ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.

మార్గదర్శకాలు అందలేదు..



పశువులకు నంబర్ కేటాయించే పద్ధతిపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు. తప్పనిసరిగా పశువులకు జియో ట్యాగింగ్ ప్రక్రియ అమలవుతుంది. అయితే కొంత ఆలస్యం కావచ్చు. దీనివల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. మాకు భారమైనా పశు యజమానులకు ఎంతో ఉపయోగపడతాయి. – ఎ నాగేశ్వరరావు, పశు వైద్యాధికారి, పిడుగురాళ్ల

డయల్ యువర్ ఆర్‌ఎంకు సమస్యల వెల్లువ

పాత గుంటూరు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని తన కార్యాలయంలో సోమవారం ఆర్‌ఎం జ్ఞానంగారి శ్రీహరి నిర్వహించిన డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రమానికి ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. చినలింగాయపాలెం నుంచి ప్రత్తిపాడుకు బస్సు నడపాలని, సత్తెనపల్లి నుంచి తాళ్లూరుకు అదనపు ట్రిప్పు కావాలని, గోరంట్ల సిటీ సర్వీసులను ఊళ్లోకి వచ్చేలా చూడాలని పలువురు కోరారు. అలాగే, వికలాంగులకే కేటాయించిన సీట్లలో వారే కూర్చునేలా చర్యలు తీసుకోవాలని దాచేపల్లి నుంచి నాగుల్‌మీరా తెలిపారు. అన్ని డిపోల కొరియర్ పాయింట్లు, ఫోన్ నెంబర్లను డిపోలలో అందుబాటులో ఉంచాలని సత్తెనపల్లి నుంచి సాంబశివరావు కోరారు. ఇలా జిల్లాలోని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అన్ని డిపోల మేనేజర్లను ఆర్‌ఎం ఆదేశించారు.



ఫోన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్‌ఎం శ్రీహరి

57 శాతం తగ్గిన రీజియన్ నష్టాలు..

గత సంవత్సరం కంటే 57 శాతం రీజియన్‌లో నష్టాలను తగ్గించామని ఆర్‌ఎం శ్రీహరి చెప్పారు. తన కార్యాలయంలో నిర్వహించిన గుర్తింపు సంఘం సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సంస్థ నష్టాలలో ఉందని, పని చేసే కార్మికులు, సూపర్‌వైజర్లు, యూనియన్ నాయకులు, అధికారులు అందరూ కలిసి సంస్థను కాపాడుకోవడానికి కృషి చేయాలని కోరారు. 2016 జులైలో రూ.9.42 కోట్ల నష్టాలు వస్తే, ఈ ఏడాది జూలైలో రూ.4.6 కోట్ల నష్టం రీజియన్‌కు వచ్చిందని వెల్లడించారు. ప్రైవేటు వాహనాల వలన నెలకు రూ.9 కోట్ల ఆదాయం నష్టపోతున్నామని, దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించి బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ సీటీఎంలు వెంకటేశ్వరరావు, వాణిశ్రీ, అధికారులు మంగ, శ్రీనివాసరావు, గుర్తింపు సంఘ కార్యదర్శి రవీంద్రరెడ్డి, ప్రసాద్, రత్నం, సుబ్బారావు పాల్గొన్నారు.

యార్డుకు 49,397 బస్తాల మిర్చి రాక

కొరిటెపాడు (గుంటూరు) : స్థానిక మార్కెట్ యార్డుకు సోమవారం 49,397 బస్తాలు మిర్చి రాగా, గత నిల్వలతో కలిపి 48,410 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాకు రూ.1,000 నుంచి రూ.7,700 వరకు ధర లభించింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం మిర్చికి రూ.1,600 నుంచి రూ.10,600 వరకు ధర పలికింది. ఏసీ కామన్ రకం రూ.2,200 నుంచి రూ.7,500 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.2,700 నుంచి రూ. 12,800 వరకు ధర పలికింది. తాలు మిర్చి క్వింటాకు రూ.600 నుంచి రూ.3,500 వరకు ధర లభించింది. ఇంకా 26,316 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి తెలిపారు.

నవ వధువు అదృశ్యం

నూజెండ్ల (వినుకొండ) : పెళ్లి అయిన రెండో రోజునే నవ వధువు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని కొత్త ఉప్పలపాడు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఈపూరు మండలం అగ్నిగుండాల గ్రామానికి చెందిన యువతిని కొత్త ఉప్పలపాడు గ్రామానికి చెందిన యువకుడికి ఇచ్చి జూలై 20న వివాహం చేశారు. అయితే 22 వ తేదీన బహిర్భూమికని వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బంధువుల ఇళ్లల్లో వెతికారు. రోజులు గడుస్తున్నా ఆమె వివరాలు తెలియకపోవటంతో సోమవారం ఐనవోలు పోలీసులను ఆశ్రయించారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట ప్రసాద్ తెలిపారు.

గుంటూరు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

- ఏపీ టూరిజం, కల్చరల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా వెల్లడి
- మాస్టర్ ప్లాన్ తయారీ కోసం కొండవీడు ప్రాంతం సందర్శన

కొండవీడును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు
5 నెలల్లో మాస్టర్ ప్లాన్



యడ్లపాడు (చిలకలూరిపేట) : కొండవీడును ప్రపంచ పర్యాటక కేంద్రంగా రూపొందించేందుకు అవసరమైన మాస్టర్ ప్లాన్‌ను ఐదు నెలల్లో ఏపీ టూరిజంశాఖ ప్రణాళికబద్ధంగా సిద్ధం చేస్తుందని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. చారిత్రక ప్రసిద్ధి చెందిన కొండవీడుకోట ప్రాంతాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ముందుగా ఘాట్‌రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ నుంచి కోట గ్రామంవైపునకు వచ్చి మెట్లమార్గం మీదుగా కొండపైకి చేరుకున్నారు. పురాతన కట్టడాలు, చెరువులు, శిథిలమైన దేవాలయాలను సందర్శించారు. ఆయా కట్టడాల ప్రస్తుత స్థితి, కొండలపై ఉన్న వనరులు, భౌగోళిక స్వరూపం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 3 గంటల పాటు కొండలపైన, సమీప ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన వెంట జాప్ రాష్ట్ర నిర్వహక కార్యదర్శి అన్నపరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పీఆర్‌ఓ రవి తదితరులు ఉన్నారు. అనంతరం ముఖేష్‌కుమార్ మీనా విలేకరులతో మాట్లాడారు.

ఆంధ్రా గోల్కొండ కానున్న 'కొండపల్లి'..

ఏపీ టూరిజంశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కొండపల్లి ప్రాంతాన్ని పూర్తిగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు ముఖేష్‌కుమార్‌మీనా తెలిపారు. మరో ఏడాదిలో తెలంగాణ రాష్ట్రంలోని గోల్కొండ తరహాలో తీర్చిదిద్దుతామన్నారు.

సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం..

అటవీ, పురావస్తు, ఆర్‌అండ్‌బీ, దేవాదాయ, పంచాయతీరాజ్ తదితర శాఖల సమన్వయం, సమష్టి సహకారంతోనే ప్రపంచ పర్యాటక రంగంగా కొండవీడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కొండవీడు భూములన్నీ అటవీశాఖ పరిధిలో, పురాతన కట్టడాలు పురావస్తుశాఖ పరిధిలో, ఆలయాలు దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్నందున ఆయా శాఖలతో పర్యాటక పరమైన అంశాల గురించి చర్చించాల్సి ఉందన్నారు. నిధులు టూరిజం ప్యాకేజీ అయినా ఆయా శాఖల సమన్వయంతోనే మాస్టర్ ప్లాన్‌ను సమగ్రంగా సిద్ధం చేసేందుకు వీలుంటుందని తెలిపారు. ఆ శాఖల నుంచి వివిధ అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. ఇందుకు కనీసం ఐదు నెలల సమయం పడుతుందని, మాస్టర్ ప్లాన్ రెడీ అయ్యాకా సీఎంకు సమర్పిస్తామని వివరించారు.

మరో ఏడాదికాలంలో దీనికి పూర్తి పర్యాటక హంగులు వస్తాయన్నారు. ప్రధానంగా లైజర్ ఫౌంటేన్, డీఆర్ పార్కు తదితర అన్ని ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వీటి కోసం గతంలో రూ.3.5 కోట్లు విడుదల అయ్యాయని, తాజాగా మరో రూ.4కోట్ల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.

జీజీహెచ్‌లో జాయింట్ అకౌంట్ ప్రారంభానికి చర్యలు

సాక్షి స్పందన

గుంటూరు మెడికల్ : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో నిధుల వినియోగానికి సంబంధించి కలెక్టర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ ఇరువురి పేరున జాయింట్ బ్యాంక్ అకౌంట్‌ను ప్రారంభించేందుకు సోమవారం ఆస్పత్రి అధికారులు చర్యలు ప్రారంభించారు. ఆస్పత్రిలో నిధుల వినియోగానికి ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం నిధులను వినియోగించేందుకు కలెక్టర్, ఆస్పత్రి సూపరింటెండెంట్‌ల పేరు మీదుగా జాయింట్ అకౌంట్ ప్రారంభించాలని 2012 ఏప్రిల్ 7న ఆరోగ్యశ్రీ చీఫ్ మెడికల్ ఆడిటర్ ఉత్తర్వులు జారీచేశారు. కాని జీజీహెచ్ అధికారులు జాయింట్ బ్యాంక్ అకౌంట్‌ను ప్రారంభించకుండా నిధులను వినియోగిస్తున్నారు. జాయింట్ అకౌంట్‌ను ప్రారంభించకుండా కలెక్టర్ అజమాయిషీ లేకపోవటంతో ఇష్టాను సారంగా నిధులను ఖర్చుచేస్తున్నారని 'సాక్షి' ఈ నెల 28న 'అంతా మా ఇష్టం..!' అనే శీర్షికతో కథనం ప్రచురించింది. దీనిపై కలెక్టర్ సైతం జాయింట్ అకౌంట్ గురించి ఆరా తీయడంతో సోమవారం బ్యాంక్ ఫారాలను తెచ్చి అకౌంట్ ప్రారంభించే ప్రక్రియను ఆస్పత్రి అధికారులు ప్రారంభించారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



కొల్లూరు : రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో కొల్లూరు లయోలా కాన్వెంట్‌కు చెందిన విద్యార్థిని ప్రతిభ చూపి పతకం కైవశం చేసుకున్నట్లు ఆ పాఠశాల డైరెక్టర్ చార్లెస్ ఆరోక్ సోమవారం తెలిపారు. విశాఖపట్నంలో తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 28, 29 తేదీల్లో జరిగిన పోటీల్లో లయోలా పాఠశాల నుంచి అరవ విష్ణుశ్రావణి, బుర్రె దీపిక, గొరికపూడి మోజెస్ పాల్గొన్నారని పేర్కొన్నారు. వీరిలో అరవ విష్ణుశ్రావణి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. పతకం గెలుపొందిన శ్రావణిని రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ కె.జగన్‌మోహన్‌రావు, పాఠశాల డైరెక్టర్ ఆరోక్, తైక్వాండో కోచ్ ఎ.డేవిడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

■ హెల్మెట్ ధరించు.. ప్రాణం నిలుపు



రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రూరల్ జిల్లా ఎస్పీ సిహెచ్. అప్పలనాయుడు ఆదేశాల మేరకు పోలీసులు హెల్మెట్ ధారణపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేము మారుతున్నాం, మరి మీరూ.. అంటూ బ్యానర్లు ప్రదర్శించారు. హెల్మెట్ల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. వన్‌టౌన్ సీఐ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శివాజీచౌక్‌లో, టూ టౌన్ సీఐ బి.కళ్యాణ్‌రాజు ఆధ్వర్యంలో రజక చెరువు వద్ద, త్రీ టౌన్ సీఐ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ప్రయాణికులకు అవగాహన కల్పించారు. -తెనాలి రూరల్

'సాక్షి' తోడుగా స్పోకెన్ ఇంగ్లిష్

3వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం

మన మనోభావాలను ఎదుటి వారికి వ్యక్తీకరించాలన్నా, వృత్తి జీవితాల్లో ఇతరుల కంటే భిన్నంగా రాణించాలన్నా అందుకు భాషే ప్రధాన వారధి. వాక్చాతుర్యానికి భాషా ప్రావీణ్యం తోడైతే ఇక ఆకాశమంత లక్ష్యమైనా చిన్నదే. ప్రస్తుత సమాజంలో అన్ని రంగాలను ఆంగ్లం శాసిస్తోంది. దానిలో పట్టు సాధించేందుకు గాను 'సాక్షి- ఎడ్జ్' స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సు మిమ్మల్ని ఆహ్వానిస్తోంది. విజయవాడ నగరంలోనే మీకు అందుబాటులో ఉండేలా నెల రోజుల పాటు తరగతులు నిర్వహించనుంది. గ్రామర్, ఉచ్చారణ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉంది. కోర్సు పూర్తయిన తర్వాత ప్రతిభావంతులకు సర్టిఫికెట్ అందించి అభినందించనుంది. ఫీజు రూ. 3,900

కోర్సుకాల పరిమితి : 3వ తేదీ నుంచి ఒక నెల కోర్సు.

తరగతులు నిర్వహించే స్థలం : రూట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, రెండో అంతస్తు, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్స్, ఎం.జి.రోడ్డు, విజయవాడ.

సమయం : సాయంత్రం 5.30 గంటల నుంచి 7.30 గంటలు.

రిజిస్ట్రేషన్ నిర్వహించే స్థలం : సాక్షి ఆఫీస్, ఫ్లాట్ నంబరు ఎస్ఎఫ్-2, మూడో అంతస్తు, గోటేటి అపార్టుమెంట్, అగ్రిగోల్డ్ ఆఫీస్ దగ్గర, లబ్బీపేట, విజయవాడ.

ఆసక్తి కలిగిన అభ్యర్థులు

96035 33300 / 96663 72301

నంబరులో ఆగస్టు 2వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల్లోపు సంప్రదించగలరు. లేదా

sakshiedge@gmail.com

అనే మెయిల్‌కు మీ వివరాలు పంపగలరు.

■ దైదలో పోటెత్తిన భక్తులు



పల్నాడులో ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీఅమరలింగేశ్వరస్వామి ఆలయానికి శ్రావణమాసం రెండో సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానమాచరించి స్వామిని దర్శించుకున్నారు. బిలంలోని స్వామికి పూజలు జరిపారు. -దైద (గురజాల రూరల్)

న్యాయవాదుల శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

సాంఘిక సంక్షేమశాఖ జిల్లా జేడీ మల్లికార్జునరావు

కొరిటెపాడు (గుంటూరు) : 2017–18 సంవత్సరానికి వృత్తి పరమైన నైపుణ్యత పెంపొందించుట కోసం షెడ్యూల్ కులాలకు చెందిన న్యాయవాద పట్టభద్రుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమశాఖ సంయుక్త సంచాలకులు ఆర్.మల్లికార్జునరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారు న్యాయవాద పట్టభద్రులై, షెడ్యూల్ కులానికి చెంది ఉండాలని, వార్షిక ఆదాయం రూ.2 లక్షలు పైబడి ఉండరాదని పేర్కొన్నారు. శిక్షణా కాలంలో నెలకు రూ.1000 చొప్పున మూడు సంవత్సరాలు శిక్షణ భృతి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అలాగే శిక్షణా సమయంలో వృత్తిపరమైన గ్రంథాలు, వస్తు సామగ్రి కొనుగోలుకు రూ.6 వేలు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు జిల్లా సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు, నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలను జతపరచి ఆగష్టు 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో దాఖలు చేయాలని ఆయన కోరారు.

గుంటూరు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017
సాక్షి

హరికథ... చేతిలో చిడతలు, కాళ్లకు గజ్జెలు, మెడలో పూల హారం.. 'హరిలో రంగ హరి' అంటూ గంటలకొద్దీ నిలబడే హరికథలు చెప్పాలి. కష్టసాధ్యమయ్యే ఈ హరికథలు సునాయాసంగా చెబుతూ ఉన్నతస్థాయికి చేరుకున్నారు హరికథా భాగవతారిణి నేమాని నాగలక్ష్మి. భక్తితో పాటు తరగని కీర్తిని ఆర్జించారు. రాజమండ్రికి చెందిన నాగలక్ష్మి విజయవాడలో భక్తరామదాసు హరికథ వినిపించడానికి వచ్చిన సందర్భంగా 'సాక్షి'తో కొద్దిసేపు మాట్లాడారు.

- ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ



Me మీ...
నేమాని నాగలక్ష్మి

హరికథే స్ఫూర్తి.. తరగని భక్తి..

ఏడో ఏట నుంచే..

హరికథా పితామహుడు ఆదిభొట్ల నారాయణదాసు హరికథకు రాచబాట వేశారు. ఎంతోమంది హరికథలు చెబుతూ ఆ కళను బతికిస్తున్నారు. 'నా ఏడో ఏట సుభద్రా కల్యాణంతో నా హరికథా జీవితం ప్రారంభమైంది' అని వివరించారు నేమాని సుభద్ర. హరికథలు చెప్పేవారి మీద కొంత చులకన భావం సమాజంలో ఉంది. అలాంటి ముద్ర తన మీద పడకుండా ఉన్నతస్థాయికి చేరుకున్నారామె. తాతగారు సుసర్ల సోమశేఖర శర్మ భాగవతుల ప్రోద్బలంతో హరికథలు చెప్పడం ప్రారంభించారు.

10వేల హరికథలు

'అతికష్టంగా ఉండే శ్రీనగజాతనయం కీర్తన తాతగారు నాకు నేర్పారు. నేను చాలా తొందరగా నేర్చుకున్నాను. మొదటి కథ అంబడాజీపేట కన్యకాపరమేశ్వరి దేవాలయంలో 5 గంటలపాటు చెప్పాను. ఆ చిన్నవయసులో నాకేమీ అలసట అనిపించలేదు.' అన్నారు నాగలక్ష్మి. ఈమె ఎక్కువగా భక్తరామదాసు, అన్నమయ్య, త్యాగయ్య, మీరా కథలు చెబుతారు. సంస్కృతంలో బీఏ పూర్తిచేశారు. ఇన్ని హరికథలు చెప్పిన అనుభవంతో 'జగద్గురువు ఆదిశంకరుల కథ'ను స్వయంగా రచించారు. అప్పుడప్పుడు సంగీత కచేరీలు చేస్తారు. ' నేను దైవబలంతో ఇప్పటివరకు సుమారు 10వేల వరకు హరికథలు చెప్పాను.' అంటారు నాగలక్ష్మి.

మణిమకుటాలెన్నో...

నాగలక్ష్మి 'హరికథాభారతి' బిరుదు పొందే స్థాయికి ఎదిగారు. 'బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో పార్వతీ కల్యాణం హరికథ చెప్పినప్పుడు వారు నాకు ఆ బిరుదు ఇచ్చారు. విజయనగరం సంగీత కళాశాలలో అన్నమయ్య జీవిత చరిత్ర చెప్పినప్పుడు 'గానకోకిల' బిరుదు అందజేశారు. హైదరాబాద్‌లో నా హరికథ పూర్తికాగానే సుమారు 10 నిమిషాల పాటు నిలబడి తప్పట్లు కొడుతూ నాకు బ్రహ్మరథం పట్టారు. మరిచిపోలేని సంఘటన ఇది. భిలాయ్ స్టీల్ ప్లాంట్ 'హరికథా చూడామణి' బిరుదు ఇచ్చారు.' అని తన గురించి చెప్పారు నాగలక్ష్మి. ఇద్దరు మగపిల్లల తల్లి అయిన నాగలక్ష్మి బాల్యంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కోసారి పిల్లల్ని స్టేజీపై పక్కన పడుకోబెట్టి కథలు చెప్పేవారు.

జనం కోసం కాదు.. జనార్ధనుడి కోసం..

ఒకసారి తాతగారు 'మా మనవరాలు పార్వతీ కల్యాణం కథ చెబుతుంది' అని మాట ఇచ్చేశారు. దాంతో నేను ఆ కథ పదిహేను రోజుల్లోనే నేర్చుకోవాల్సి వచ్చింది. భగవదనుగ్రహం వల్ల ఈరోజు ఈస్థాయికి వచ్చాను. ఒకసారి నాకు హిస్టెక్టమీ సర్జరీ అయిన పదిహేను రోజులకే కథ చెప్పాల్సి వచ్చింది. ఆరోజు మాత్రం కూర్చుని కథ చెప్పాను. నా కథలు ప్రజల కోసం కాదు, పరమేశ్వరుడి కోసమని భావిస్తాను. ఆడవారిలో త్యాగరాజు కథ ఎక్కువసార్లు చెప్పింది నేనే. – నేమాని నాగలక్ష్మి

కాలం కాంతిపుంజంలా పరిగెడుతున్నా.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతున్నా.. ఇంకా గంటలకొద్దీ క్యూల్లో నిలబడి ఆ బిల్లు, ఈ బిల్లు కట్టాల్సిందేనా? అంటే.. అవసరమే లేదంటోంది 'మీ చేతిలో మీ సేవ' యాప్. ఒక్క క్లిక్‌తో మన చేతిలోకి చేరి అన్ని రకాల సేవలను ఉచితంగా అందిస్తోంది. మరి.. ఈ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి? దీనిద్వారా మనం ఎలాంటి సేవలను పొందవచ్చు.. అంటే..

యాప్‌ను ఇలా స్టార్ట్ చేయాలి

స్మార్ట్‌ఫోన్ తీసుకుని అందులో ప్లేస్టోర్ ఓపెన్ చేయాలి. ఇందులో మీసేవ యాప్ అని టైప్‌చేస్తే మీ సేవ ఐకాన్ కనిపిస్తుంది. ఐకాన్‌పై డబుల్ క్లిక్ చేస్తే యాప్ ఇన్‌స్టాల్ అవుతుంది. తర్వాత యాప్‌ను ఓపెన్ చేసి ముందుగా సైన్‌యాప్‌పై క్లిక్‌చేసి పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు నాలుగు అంకెల్ పాస్‌వర్డ్ వస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయిన యాప్ ఐకాన్‌ను ఓపెన్‌చేసి ఫోన్ నంబర్ నమోదుచేసి సబ్‌మిట్ క్లిక్ చేస్తే పనిచేయడం ప్రారంభిస్తుంది. సర్వీసులకు సంబంధించిన ఫీజులు నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చు. టాప్ అప్ చేసుకుంటే నేరుగా యాప్ ద్వారా ఫీజులు బదిలీ అవుతాయి.



మీ చేతిలో మీ సేవ

చిలకలూరిపేట రూరల్ : మీ చేతిలో మీ సేవ.. కొత్తగా అందుబాటులోకి వచ్చిన అప్లికేషన్ పేరు ఇది. దీనిద్వారా 150 రకాల సేవలను పొందవచ్చు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు ఎప్పుడూ ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఇలాంటి వాటిని అధిగమించి రెవెన్యూ, ఇతర సేవలను సులభతరం చేసి, నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఇందులో మనకు అవసరమైన భాషను వినియోగించుకునే వెసులుబాటు కూడా ఉంది. ఈ యాప్ ద్వారా ప్రస్తుతం కొన్ని ఐకాన్‌లు మాత్రమే అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఇప్పటి వరకు 7వేల మందికి పైగా వినియోగించినట్లు తెలుస్తోంది.

అందుబాటులో ఉన్నవి..

బిల్ పేమెంట్‌లు, సర్వీసులు, మొబైల్, టీడీహెచ్, రీచార్జి, పోస్ట్‌పెయిడ్, ల్యాండ్‌లైన్ బిల్లుల చెల్లింపులు, నగదు బదిలీ, ట్రాఫిక్ చలానా, ఇతర బిల్లులు, ప్రభుత్వ సమాచారం, దేవదాయ శాఖలోని స్వామివారి టికెట్లు, గదుల కేటాయింపు, ట్రావెల్స్ టికెట్లు, బుకింగ్ సర్వీసులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ప్రభుత్వ వైద్యశాఖ, ఆర్టీసీ, గ్యాస్, బీమా బిల్లులు, విద్యార్థుల స్కాలర్‌షిప్ వివరాలు, విద్యుత్ బిల్లులు, ప్రభుత్వ పథకాలు, నీటి బిల్లులు తదితర వాటి గురించి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి.

యాప్‌లో రెవెన్యూ సేవలు



రెవెన్యూ విభాగంలోని అన్ని రకాలకు చెందిన సేవలను 'మీ చేతిలో మీ సేవ' యాప్‌లో ఉన్నాయి. విద్యార్థులు కోరుకునే అన్ని ధ్రువీకరణ పత్రాలు దీనిద్వారా అందిస్తాం. ఆలస్య జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, రైతులకు చెందిన అడంగల్, వన్‌బీ, పహాణీ తదితర వాటిని యాప్ ద్వారా అర్జీ చేసిన వెంటనే ఆన్‌లైన్ ద్వారా అందిస్తాం. – అళహరి వెంకట సురేష్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్, చిలకలూరిపేట

యాప్ అందించే సేవల వివరాలు

- రెవెన్యూ శాఖలకు చెందిన సమాచారం, ధ్రువీకరణ పత్రాలు అవసరమైతే ఈ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకుని పొందే అవకాశం ఉంది.
- సర్వీస్ ఐకాన్‌పై క్లిక్‌చేస్తే, కేటగిరి–ఏ కింద రెవెన్యూ రికార్డులకు చెందిన సమాచారం లభిస్తుంది.
- ఆర్‌వోఆర్, అడంగల్, పహాణీ, వన్‌బీ, అమరావతి సమాచారం, కొత్త ఓటరు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ఉంటుంది. కేటగిరి–బీలో ప్రభుత్వ సేవల గురించి పూర్తి వివరాలు వెల్లడిస్తుంది.
- ఇంటెన్సివ్ మంజూరు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ జారీ, ఆదాయ, ఈబీసీ, ఓబీసీ సర్టిఫికెట్ జారీ, రేషన్‌కార్డు సరెండర్, రేషన్ కార్డు ట్రాన్స్‌ఫర్, లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్, డెత్, వ్యవసాయ, దేవాదాయ శాఖలకు చెందిన పూర్తి సమాచారం తెలియజేస్తుంది.
- వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు, సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం సబ్సిడీలపై అందిస్తున్న విత్తనాలు, ఎరువులు వాటి పంపిణీ తీరు తదితర వాటిని వివరిస్తుంది.
- ఈ యాప్ ద్వారా అర్జీ చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల రూముల బుకింగ్‌లూ దీనిద్వారా పొందవచ్చు.
- అత్యవసర ఫోన్ నంబర్‌లు, ఆంధ్రప్రదేశ్, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాల వివరాలు, ఆర్టీసీ డిపోలు, పోలీస్‌స్టేషన్‌లు, ప్రభుత్వ వైద్యశాలలు, ప్రభుత్వ పథకాలు, ప్రోగ్రామ్‌లు, బ్లడ్‌బ్యాంక్‌ల వివరాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్ పథకాలు అమల్లో ఉన్న వాటిని తెలియజేస్తుంది.
- మీ సేవ దరఖాస్తు స్థితి, వాతావరణ సమాచారం, బిల్లుల చెల్లింపులు, సేవల కింద విద్యుత్ బిల్లులు, ఆధార్‌కార్డు సేవలు, గ్యాస్ బిల్లులు, బీమా బిల్లులు, నీటి బిల్లులు చెల్లించవచ్చు.

వీఐపీ ఘాట్ క్లోజ్



కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వీఐపీ ఘాట్ పట్టుమని ఏడాది కూడా కాకుండానే నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఫలితంగా ఘాట్‌ను మూసివేశారు. కృష్ణా పుష్కరాల నేపథ్యంలో గత ఏడాది కోట్లాది రూపాయలు వెచ్చించి వీఐపీ ఘాట్, దుర్గాఘాట్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. పుష్కర పనుల్లో నాణ్యత లేకపోవడం, నిర్వహణ బాధ్యతలు ఎవరికీ పట్టకపోవడంతో వీఐపీ ఘాట్‌లోని స్టీల్ బారికేడ్లు వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన స్టీల్ గేట్‌ను జాలర్లతో వెతికించి గట్టున ఓ చెట్టుకు కట్టేశారు. మరోవైపు యాత్రికులెవరూ వీఐపీ ఘాట్‌లోకి దిగి పుణ్యస్నానాలు చేయకుండా తాళ్లు అడ్డు కట్టారు. ఇతర స్నానఘాట్‌లో పుణ్యస్నానాలు చేసిన భక్తులు, యాత్రికులు ఈ తాళ్లపై దుస్తులు ఆరబెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పుష్కర స్నాన ఘాట్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని భక్తులు కోరుతున్నారు. – ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)



'ఎకో'దంతాయ ధీమహే..





మనిషిని సృష్టించి.. ప్రాణంపోసేది పరమాత్మ అయితే, ఆ దైవానికే అందమైన రూపమిచ్చి సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నారు వీరు. కష్టాన్నే పెట్టుబడిగా, శ్రమనే ఆయుధంగా మలచుకుని పరమాత్మకు ప్రాణంపోస్తున్నారు. పర్యావరణానికి మంచిచేసే మట్టి వినాయక విగ్రహాలను తయారుచేస్తూ ఆకట్టుకుంటున్నారు పెనమలూరు సెంటర్‌లోని కార్మికులు. కోల్‌కతా నుంచి వచ్చిన వీరు విగ్రహాల తయారీకి కేవలం మట్టి, గడ్డిని మాత్రమే వినియోగిస్తున్నారు. ఫొటోలు : నడిపూడి కిషోర్, విజయవాడ

అతిపిన్న వయసులో విశ్వనాథ వారిపై కవిత రాశారాయన. సంస్కృతాంధ్ర భాషల్లో ఎంఏలు, పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఒకే కళాశాలలో 39 ఏళ్లు పనిచేసిన అరుదైన రికార్డు ఆయన సొంతం. భాషాప్రవీణ పూర్తికాగానే కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. విజయవాడలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనను సత్కరించింది. - ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ



Timely సందర్భం
పాలపర్తి శ్యామలానంద ప్రసాద్

పాలపర్తి.. తెలుగు కీర్తి..

- అచ్చతెలుగు అవధాని
- ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ

భాషాప్రవీణతోనే ఉద్యోగం

1979లో సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో అధ్యాపకుడిగా తన 21వ ఏట ఉద్యోగ జీవితం ప్రారంభించారు. కళాశాలలో పనిచేస్తూనే ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు, ఎంఏ సంస్కృతం పూర్తిచేశారు. ఆ తరువాత ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి తెలుగులో పీహెచ్‌డీ, తిరుపతి సంస్కృత విద్యాపీఠం నుంచి సంస్కృతంలో పీహెచ్‌డీ అందుకున్నారు. భాషాప్రవీణతో ఉద్యోగంలో చేరిన ఏకైక వ్యక్తి పాలపర్తి శ్యామలానంద ప్రసాద్.

అచ్చతెలుగు అవధాని

అచ్చతెలుగు అవధానం చేసిన మొట్టమొదటి వ్యక్తి పాలపర్తి. దేశవిదేశాల్లో సుమారు 500కుపైగా అవధానాలు చేసి మెప్పించారు. అమెరికాలో అసమాన అవధాన సార్వభౌమ బిరుదు, కనకాభిషేకం అందుకున్నారు. ఇప్పటివరకు 12 పుస్తకాలు రచించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో 1957లో జన్మించిన పాలపర్తి స్వస్థలం అవనిగడ్డ. 'సాక్షి' దినపత్రికలో 'సందేశం' శీర్షికన సుమారు వంద వారాల పాటు మహాభారతంలోని అంశాలను వ్యక్తిత్వ వికాసానికి అనుసంధానిస్తూ వ్యాసాలు రాశారు. వాటిని 'మనస్సాక్షి మహాభారతం' పేరున పుస్తకంగా ప్రచురించారు. విజయవాడకు చెందిన తెలుగు పండితులు పాలపర్తికి ఈ అరుదైన అవకాశం దక్కింది.

- 1995లో ఏక దిన సంపూర్ణ సంస్కృతాంధ్ర శతావధానం చేసిన ఏకైక వ్యక్తి పాలపర్తి.
- 1999లో తెలుగు విశ్వవిద్యాలయం వారి నుంచి అవధాన సత్కారం అందుకున్నారు.
- 2015లో ఉగాది పురస్కారం అందుకున్నారు.
- 2002లో అధికార భాషా సంఘం సత్కారం అందుకున్నారు.
- పంచారామ, పంచభూతలింగ సుప్రభాతాలు, షిర్డీసాయి సహస్రనామ స్తోత్రం రచించారు.

ఆ అదృష్టం మరువలేను

కాశీ విశ్వనాథుని ఆలయంవారు 2003లో ప్రత్యేకంగా ఆహ్వానించి, విశ్వేశ్వరుడి మీద సుప్రభాతం రచించమన్నారు. మొత్తం 32 శ్లోకాలుగా మూడు నెలల్లో పూర్తిచేశాను. ఆ సుప్రభాత గ్రంథాన్ని కాశీక్షేత్రం గర్భాలయంలో స్వామివారి ముందు ఉంచి చదవడం నా జీవితంలో మరిచిపోలేను. అక్కడే కాశీకవి బిరుదు అందుకున్నాను. నేటికీ నిత్యం ఈ సుప్రభాతంతోనే కాశీ విశ్వేశ్వరుడికి సుప్రభాత సేవ చేస్తున్నారు. అన్ని బిరుదుల కంటే మించిన అదృష్టం. – పాలపర్తి శ్యామలానంద ప్రసాద్